RNI NO : TEL TEL2023/46567

# అక్షర వేదం

తెలుగు దిన పత్రిక

ప్రతి అక్షరం ప్రజల పక్షం

www.aksharavedam.com


**విలేకరులు కావలెను**

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును.

చీఫ్ ఎడిటర్: పంబిల్ల రవీందర్ (9030653934)

ఎడిటర్ : పొన్నం ప్రసాద్ గౌడ్ (9666992524)

కరీంనగర్ సంపుటి : 03 సంచిక - 112 పేజీలు - 06 వెల - 02/- ఆదివారం 16 మార్చి 2025



## రాష్ట్ర అభివృద్ధికి శక్తివంచన లేకుండా పనిచేస్తా...

- అభివృద్ధి, పారదర్శక పాలన ప్రాధాన్యతతో ముందుకు
- ప్రజలకు మేలు జరగాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన
- తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి

**అక్షర వేదం/హైదరాబాద్, మార్చి 15:** ప్రజా ప్రతినిధుల సూచనలు, సలహాలు తీసుకుంటూ ప్రజల మన్ననలు పొందే విధంగా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి శక్తివంచన లేకుండా పనిచేస్తానని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగుల ప్రయోజనాలను వారి సీనియారిటీ ప్రకారం ఏడాదిలోగా వంద శాతం చెల్లిస్తామని చెప్పారు. ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి, పారదర్శక పాలన ప్రాధాన్యతతో ముందుకు వెళుతోందని, అందుకు ప్రజా ప్రతినిధులతో పాటు ఉద్యోగులు అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్ర గవర్నర్ చేసిన ప్రసంగంపై రెండు రోజులుగా సాగిన చర్చకు శాసనమండలి, శాసనసభల్లో ముఖ్యమంత్రి సుదీర్ఘంగా సమాధానం ఇచ్చారు. ప్రభుత్వానికి వచ్చే సహేతుకమైన సలహాలను తప్పకుండా స్వీకరిస్తామని చెప్పారు. వాస్తవాలను వివరిస్తూ పారదర్శకంగా ప్రజలకు ప్రభుత్వం జవాబుదారిగా పనిచేస్తుందని స్పష్టం చేశారు. గడిచిన 15 నెలలుగా ప్రభుత్వం అమలు చేసిన కార్యక్రమాల ప్రాతిపదికగానే ఆయా అంశాలను గవర్నర్ ప్రసంగంలో చేర్చాం, గవర్నర్ ప్రసంగంపై సభలో వచ్చే సూచనలు, సలహాలను బడ్జెట్‌లో ప్రతిబింబించే ప్రయత్నం చేస్తాం, అబద్ధాల ప్రాతిపదికన ప్రభుత్వాన్ని నడుపదలుచుకోలేదు. ప్రజలకు మేలు జరగాలన్నదే ప్రభుత్వ ఆలోచన అని ఉద్ఘాటించారు. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచ దేశాలతో పోటీ పడే విధంగా, పెట్టుబడులను తెచ్చి, వీలైనంత మేరకు సంక్షేమం, అభివృద్ధి చేస్తూ, పారదర్శక పరిపాలనను తీసుకురావాలన్న తాపత్రయంతో ఆలోచనలు చేస్తున్నాం. రాష్ట్రానికి ఉన్న అప్పులు, ఆదాయ వివరాలను తెలియజేస్తూ, ఆదాయ వనరులను పెంచుకోవడానికి ఉన్న అన్ని మార్గాలను అన్వేషిస్తూ పనిచేస్తున్నామని చెప్పారు.

వివరాలు 2లో

## ఓటర్-ఆధార్ కార్డు సీడింగ్‌పై సీఈసీ చర్చలు



**అక్షర వేదం/న్యూఢిల్లీ,మార్చి15:** ఓటరు ఐడీల్లో జరిగిన అవకతవకల ఆ సమస్యను పరిష్కరించేందుకు భారత ప్రధాన ఎన్నికల అధికారి జ్ఞానేశ్ కుమార్ కీలక నిర్ణయం తీసుకున్నారు. కేంద్ర హోంశాఖ కార్యదర్శి, లెజిస్లేటివ్ సెక్రటరీతో పాటు యూఐడీఏఐ సీఈవోతో భేటీకానున్నారు. ఓటరు ఐడెంటిటీ కార్డును.. ఆధార్ కార్డుతో అనుసంధానం చేయాలన్న అంశంపై చీఫ్ ఎలక్షన్ కమీషనర్ నిర్ణయం తీసుకోనున్నారు. ఎలక్టోరల్ డేటాలో జరుగుతున్న అక్రమాలకు చెక్ పెట్టే ఆలోచనతో ఓటరు -ఆధార్ కార్డు సీడింగ్ గురించి చర్చించను న్నారు. అయితే వాలంటరీ పద్ధతిలో ఆధార్ డేటాబేస్‌తో ఓటరు ఐడీలను సీడింగ్ చేసే అవకాశం ఇప్పటికే ఉన్నది. కానీ అక్రమాలు ఎక్కువ అవుతున్న నేపథ్యంలో.. ఈ ప్రక్రియను కచ్చితంగా పాటించే రీతిలో చర్యలు చేపడుతున్నారు. ఉడాయ్ సీఈవోను కూడా చీఫ్ ఎన్నికల అధి కారి ఈ అంశంపై కలవనున్నారు. ఇటీవల ముగిసిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో .. ఓటరు రోల్స్‌లో భారీగా అక్రమాలు జరిగినట్లు ఆమ్ ఆద్మీ పార్టీ ఆరోపించింది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించేందుకు బీజేపీ ఓటర్ జాబితాలను మార్చేసినట్లు ఆమ్ ఆద్మీ ఆరోపించింది. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఓటర్ల జాబితా నుంచి పేర్లను ఈసీఐ తొలగించినట్లు కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది.

### విమానాశ్రయాల తరహాలో

## బేగంపేట రైల్వే స్టేషన్

- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి
- స్టేషన్‌లో పునరాభివృద్ధి పనులు ప్రారంభం



**అక్షర వేదం/హైదరాబాద్, మార్చి 15:** అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం వివిధ రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్‌తో కలిసి బేగంపేట రైల్వేస్టేషన్‌ను సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడారు. రైల్వేలో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని కిషన్‌రెడ్డి అన్నారు. త్వరలోనే బేగంపేట రైల్వే స్టేషన్‌ను ప్రారంభిస్తామని తెలిపారు. మరో 10 శాతం పనులు పూర్తి కావాల్సి ఉందని, విమానాశ్రయాల తరహాలో రైల్వేస్టేషన్‌ను అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. రూ.26.55 కోట్లతో మొదటి విడత పనులు జరుగుతున్నాయని, మరో రూ.12 కోట్లతో రెండో విడత పనులు పూర్తి చేస్తామని కిషన్ రెడ్డి అన్నారు. ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా దశల వారీగా అభివృద్ధి పనులను పూర్తి చేస్తున్నామని తెలిపారు. ఒకప్పుడు రైల్వేస్టేషన్‌కు వస్తే ముక్కు మూసుకొని రావాల్సిన పరిస్థితి ఉండేదని, ప్రధాని నరేంద్ర మోదీ స్వచ్ఛభారత్ ద్వారా స్వచ్ఛ రైల్వేస్టేషన్ పేరుతో వినూత్న మార్పులను తీసుకొచ్చారని గుర్తు చేశారు. చర్లపల్లి రైల్వే స్టేషన్‌ని కూడా

వివరాలు 2లో



## సెంట్రల్ యూనివర్సిటీ భూములు విక్రయిస్తే ఊరుకోం : ఆర్.కృష్ణయ్య

**అక్షర వేదం/హైదరాబాద్, మార్చి 15:** సెంట్రల్ యూనివర్సిటీ భూములను విక్రయిస్తే అడ్డుకుంటామని రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య హెచ్చరించారు. ప్రభుత్వం నిర్వహించే వేలంలో ఎవరూ పాల్గొనవద్దని, ఆ భూములను కొనుగోలు చేస్తే అందులో అడుగుపెట్టనీయబోమన్నారు. భూముల విక్రయంపై ప్రధాని మోదీకి ఫిర్యాదు చేస్తామన్నారు. భూముల విక్రయాలను ఆపకపోతే ఏఐసీసీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. కాచిగూడలోని ఓ హెూటల్‌లో ఆలిండియా ఓబీసీ స్టూడెంట్స్

వివరాలు 2లో

## అసెంబ్లీలో పల్లా X భట్టి



**అక్షర వేదం/హైదరాబాద్, మార్చి 15:** తెలంగాణ శాసన సభలో శనివారం వాడీవేడి చర్చ జరిగింది. ప్రతిపక్ష నేత, బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై పలు ఆరోపణలు గుప్పించారు. ఎన్నికల హామీల్లో కేవలం 10 శాతం మాత్రమే అమలు చేస్తూ మిగతా వాటిని గాలికి వదిలేశారని మండి పడ్డారు. గవర్నర్ ప్రసంగంపైనా పల్లా పలు వ్యాఖ్యలు చేశారు. దశ, దిశ లేదంటూ గవర్నర్ ప్రసంగాన్ని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం అహంకార పూరితంగా వ్యవహరిస్తూ జర్నలిస్టులపైనా కేసులు పెట్టి వేధిస్తోందని ఆరోపించారు. తెలంగాణ అస్తిత్వంపై కాంగ్రెస్ సర్కారు

వివరాలు 2లో



## జన జీవనంలోకి మావోయిస్టులు

- భద్రాద్రి పోలీసుల ఎదుట 64 మంది లొంగుబాటు

**అక్షర వేదం/భద్రాద్రి కొత్తగూడెం,మార్చి15:** తెలంగాణ, ఛత్తీస్‌గడ్ సరిహద్దులో మావోయిస్టు పార్టీలో పని చేసే 64 మంది భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీ కార్యాలయంలో లొంగిపోయారు. వీరిలో ఏసీఎం సభ్యులు సహా పార్టీ సభ్యులు ఉన్నారు. పోలీసులు, రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న పనులకు ఆకర్షితులై పెద్ద ఎత్తున మావోయిస్టులు లొంగిపోయారని ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి

వివరాలు 2లో

## పసుపు ధరలు పెంచి రైతులను ఆదుకోండి

- కేంద్రమంత్రికి మంత్రి తుమ్మల లేఖ



**అక్షర వేదం/హైదరాబాద్, మార్చి 15:** పసుపు ధరలను పెంచి కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలనిమంత్రి తుమ్మల నాగేశ్వరరా రావు కేంద్రాన్ని కోరారు. ఈ మేరకు ఆయన కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ దృష్టికి తీసుకెళ్లారు. పసుపు ధర పడిపోయే సూచనలు కనిపిస్తున్నాయం మంత్రి లేఖ రాశారు. రాష్ట్రంలో పసుపు ధరలపై దృష్టి సారించి పసుపు రైతులను ఆదుకోవాలని తుమ్మల లేఖలో కోరారు. మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీం కింద పసుపును కొనుగోలు చేయాలని కోరారు. ఎన్ఏఎఫ్ఈడీ ద్వారా మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ కింద పసుపు సేకరణ చేయాలనీ కేంద్రమంత్రి శివరాజ్ చౌహాన్‌ను మంత్రి తుమ్మల కోరారు. రాష్ట్రంలో పసుపు సాగు సుమారు 42,093 ఎకరాలు అని.. 1,25,436 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి జరిగిందన్నారు. ప్రస్తుతం, పసుపు ధర క్వింటాల్‌కు రూ.17,000 నుంచి రూ.11,000 మధ్య ఉందన్నారు. అయితే ఇది మరింత తగ్గే సూచనలు ఉన్నాయన్నారు. ఇంకా గత సంవత్సరం పసుపు నిల్వలు అమ్ముడుపోలేదని తెలిపారు. గత రెండు సంవత్సరాల్లో పసుపు ధరల నాణ్యత ఆధారంగా దాదాపు 17? నుంచి 27? వరకు తగ్గాయన్నారు. రైతులను ఆర్థిక నష్టాల నుంచి రక్షించడానికి తక్షణ జోక్యం చేసుకోవాలని వినతి చేశారు. స్వామినాథన్ కమిటీ సిఫార్సు మేరకు సాగు

వివరాలు 2లో

## కాంగ్రెస్ పాలనలో తెలంగాణకు అన్యాయం : హరీశ్‌రావు



**అక్షర వేదం/హైదరాబాద్, మార్చి 15:** కాంగ్రెస్ పాలనలో తెలంగాణకు నాటి నుంచి నేటి వరకు అన్యాయమే జరిగిందని, ఇప్పుడు జరుగుతుందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అసెంబ్లీలో పచ్చి అబద్ధాలు మాట్లాడారని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు జరిగిన అన్యాయానికి కారణం కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. కాంగ్రెస్ నిర్లక్ష్యం వల్ల 299 టీఎంసీల నీటి పంపకాలు చేశారని చెప్పారు. 299 టీఎంసీల నీటి వినియోగం కంటే ఎక్కువ ప్రాజెక్టులు లేవని తెలిపారు. పదేళ్లు సీఎంగా ఉన్న కేసీఆర్‌చావును సీఎం రేవంత్ రెడ్డి కోరుకున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో హరీష్‌రావు చిట్‌చాట్ చేశారు. తెలంగాణ కోసం ప్రాణాలు ఫణంగా పెట్టిన కేసీఆర్ చావు కోరుకోవడం తప్పు.. అందుకే అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి స్పీచ్‌ను బహిష్కరించామని హరీష్‌రావు అన్నారు. తెలంగాణలో ప్రాజెక్టులు కట్టలేదు కాబట్టి..299 టీఎంసీల నీరు తాత్కాలికంగా కేటాయించారని హరీష్‌రావు గుర్తుచేశారు. ప్రాజెక్టులు కట్టని పాపం కాంగ్రెస్‌దేనని విమర్శించారు. ఢిల్లీకి రాహుల్ బొజ్జా, ఈఎన్సీ అనిల్ వెళ్లారని.. నీటి కేటాయింపులపై చర్చించారని చెప్పారు. తెలంగాణకు అన్యాయం జరిగేలా ఎందుకు ఒప్పుకుని వచ్చారని హరీష్‌రావు ప్రశ్నించారు. పోతిరెడ్డిపాడు కోసం పీజేఆర్ కొట్లాడారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి పదవుల కోసం పెదవులు మూసుకున్నారని ఆరోపణలు చేశారు. తెలంగాణ కాంగ్రెస్ నాయకులు ఒక్క రోజు కూడా వ్యతిరేకించలేదని.. 40 రోజులు

వివరాలు 2లో

## విమానాశ్రయాల తరహాలో బేగంపేట రైల్వే స్టేషన్

(మొదటి పేజీ తరువాయి)

అధునాతనంగా నిర్మించుకొని ప్రారంభించుకున్నామని, బేగంపేట రైల్వేస్టేషన్‌లో అందరూ మహిళలే ఉద్యోగులు ఉండేలా చూస్తామని అన్నారు. త్రిభాషా విధానం దేశంలో కొత్తతి ఏమీ కాదని, కేంద్ర ప్రభుత్వం బలవంతంగా తమపై హిందీ రుద్దుతోందని దుష్ప్రచారం చేస్తున్నారని కిషన్?రెడ్డి పేర్కొన్నారు. ఏ ఒక్కరిపై కూడా బలవంతంగా హిందీని రుద్దే ప్రయత్నం చేయలేదని, ఏ భాష కావాలంటే అందులో చదువుకునే అవకాశం ఉందని తెలిపారు. తమిళ భాషలో తీసిన సినిమాలు హిందీలో డబ్ చేసి రూ.కోట్లు లాభాలను నిర్మాతలు పొందుతున్నారని, వాళ్లకా లాభాలు ఎలా వస్తున్నాయని ప్రశ్నించారు. భాష పేరుతో దేశాన్ని విభజించాలని చూడటం సరికాదని అన్నారు. సీఎంగా స్టాలిన్ ఏం చేశాడో చెప్పి తమిళనాడు ప్రజల్ని ఓట్లు అడగాలని కోరారు. ఆయనేం చేయలేదు కాబట్టే భాష పేరు మీద దుష్ప్రచారం చేస్తూ ఎన్నికలు దాటేయాలని చూస్తున్నారని అన్నారు. పునర్విభజనకు సంబంధించి 2009 సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటి విధానాలే ఇప్పటికీ కొనసాగుతున్నాయని అన్నారు. పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజనపై కొత్త విధానం రాలేదని, డీ లిమిటేషన్ చేస్తే సీట్లు తగ్గుతాయనేది దుష్ప్రచారం మాత్రమేనని అన్నారు.

## సెంట్రల్ యూనివర్సిటీ భూములు విక్రయిస్తే ఊరుకోం : ఆర్.కృష్ణయ్య

(మొదటి పేజీ తరువాయి)

అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు జి.కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల సమావేశంలో ఆర్.కృష్ణయ్య మాట్లాడారు. గచ్చిబౌలిలో సెంట్రల్ యూనివర్సిటీ పరిధిలోని 400 ఎకరాల భూమిని అమ్మడానికి రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిందని, ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని పార్లమెంట్‌లో ప్రస్తావిస్తామన్నారు. ఆలిండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శివకుమార్, ఓయూ జేఏసీ చైర్మన్ రాజు, బీసీ సంఘాల నేతలు కోల జనార్ధన్, నందగోపాల్, ఉదయ్, చెరుకు మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## పసుపు ధరలు పెంచి రైతులను ఆదుకోండి

(మొదటి పేజీ తరువాయి)

ఖర్చు ఆధారంగా మార్కెట్ ఇంటర్వెన్షన్ ప్రైస్‌తో ఎన్‌ఏఎఫ్‌ఈడీ ద్వారా మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ కింద పసుపును కొనుగోలు చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖలో కోరారు. అంతకు ముందు కూడా కేంద్రమంత్రికి లేఖ రాసిన మంత్రి.. మార్చి నెలలో అధికమొత్తంలో పసుపు పంట మార్కెట్ కు వచ్చే అవకాశం ఉన్నందున రైతులు నష్టపోకుండా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని లేఖలో పేర్కొన్నారు.రాష్ట్రంలో పసుపు రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. సీజన్ ప్రారంభం నుంచే సరైన గిట్టుబాటు ధర లేక రైతులు అల్లాడుతున్న పరిస్థితి. అంతేకాకుండా మార్కెట్‌లో దోపిడీకి అంతేలేకుండా పోయింది. చాలా ఏళ్ల నుంచి పసుపు సాగు చేస్తున్నప్పటికీ ఇల్లాంటి పరిస్థితి ఎప్పుడూ లేదని రైతులు వాపోతున్నారు. పసుపుకు గిట్టుబాటు ధర కల్పించాలంటూ రైతులు రో÷–డడెక్కి ధర్నాలు కూడా చేశారు. ప్రభుత్వమే తమను ఆదుకోవాలని.. పసుపుకు గిట్టుబాటు ధర కల్పించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## జన జీవనంలోకి మావోయిస్టులు

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. దీనికి జిల్లా ఎస్పీ, సీఆర్?పీఎఫ్? వారు సంయుక్తంగా కృషి చేశారని అన్నారు. లొంగిపోయిన 64 మందిలో 48 మంది పురుషులు, 16 మంది స్త్రీలు ఉన్నారు. లొంగిపోయిన వారందరికీ ఒక్కొక్కరికి రూ.25,000 చొప్పున మొత్తం రూ.16 లక్షలు అందజేశారు. పునరావాసంతో పాటు పని, భూమి కల్పిస్తామని ఐజీపీ హామీ ఇచ్చారు. తెలంగాణ సరిహద్దులో ఇంకా 95 మందికి పైగా మావోయిస్టులు ఉన్నారని సమాచారం ఉందని, వారు కూడా లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలవాలని పిలుపునిచ్చారు. ఎస్పీ, సీఆర్?పీఎఫ్? సిబ్బంది, పోలీస్ సిబ్బందిని ఐజీపీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ రోహిత్ రాజ్, భద్రాచలం ఏఎస్పీ, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు. ఈరోజు మాకు ముఖ్యమైన రోజు. 64 మంది మావోయిస్టులు వారి ఉద్యమాన్ని వదిలేసి, జన జీవన స్రవంతిలో కలిసి పోతున్నారు. వీరిలో 48 మంది పురుషులు, 16 మంది స్త్రీలు ఉన్నారు. లొంగిపోయిన వారందరికీ ఒక్కొక్కరికి రూ.25,000 చొప్పున ఇస్తున్నాం. మిగిలిన మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవాలని కోరుతున్నామని ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.



## రాష్ట్ర అభివృద్ధికి శక్తివంచన లేకుండా పనిచేస్తా...

(మొదటి పేజీ తరువాయి)

సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఎస్సీ వర్గీకరణ అంశాన్ని ఎంత చిత్తశుద్ధితో చేశామన్నది చెప్పారు. బీసీ కులగణన అవసరం, ఆవశ్యకత, జరిగిన తీరును సమగ్రంగా వివరించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి ఒక ప్రాతిపదిక కావాలని, అందుకోసం చిత్తశుద్ధితో కులగణన చేశామని వివరించారు. బీసీ సబ్ ప్లాన్ తీసుకొచ్చే ప్రయత్నం చేస్తాం. తెలంగాణలో వ్యవసాయ కుటుంబాలను ఆదుకోవాలన్న లక్ష్యంతోనే రైతులను రుణ విముక్తులను చేయాలని రెండు లక్షల రుణ మాఫీ చేశాం. అలాగే, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, పంట కొనుగోలు, సన్నవడ్లకు బోనస్, రైతాంగ సమస్యల పరిష్కారానికి రైతు కమిషన్ ఏర్పాటు వంటి రైతులకు తోడ్పాటును అందించే కార్యక్రమాలను సోదాహరణగా వివరించారు. వ్యవసాయ రంగానికి ప్రభుత్వం చేసిన చర్యలపై చర్చకు సిద్ధంగా ఉన్నామన్నారు. విభజన తర్వాత రాష్ట్ర నీటి వాటా సాధనకు ఎలాంటి ప్రయత్నాలు చేసిందీ వివరించారు. తెలంగాణకు న్యాయబద్ధంగా దక్కాల్సిన నీటి వాటా కోసం చేస్తున్న ప్రయత్నాలు, పోరాటాలను తెలిపారు. గత పదేళ్ల కాలంలో నీటి కేటాయింపుల విషయంలో తెలంగాణ వాటా దక్కించుకోవడంలో ఎలా విఫలమైందీ ప్రాజెక్టుల వారిగా ముఖ్యమంత్రి వివరించారు. మహిళల సాధికారత కోసం చేపట్టిన పనుల ఒక్కొక్కటిగా సమగ్రంగా వివరించారు. అలాగే గత పదేండ్లలో విద్యా రంగ పరిస్థితులను విడమరుస్తూ, విద్యా రంగ అభివృద్ధికి 15 నెలలుగా ప్రజాప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను సభముందు ఆవిష్కరించారు. పదేళ్లుగా నిర్వీర్యం చేసిన యూనివర్సిటీలను తిరిగి జీవం పోయడానికి చేసిన ప్రయత్నాలను చెప్పారు. విద్యార్థుల్లో నైపుణ్యం కొరవడి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభించని పరిస్థితులను అధ్యయనం చేసి సాంకేతిక నైపుణ్యం పెంచాలన్న ఉద్దేశంతో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ స్థాపన, క్రీడాభివృద్ధికి ప్రత్యేకంగా యూనివర్సిటీ స్థాపన, క్రీడాభివృద్ధికి ఆస్ట్రేలియా, దక్షిణ కొరియా దేశాలతో ఒప్పందాలు, దశాబ్దాలుగా మూస పద్ధతిలో నడుస్తున్న ఐటీఐలను ఆధునిక సాంకేతికత జోడించి ఏటీసీలుగా మార్చుతున్న విధానాలను తెలియజేశారు. ఉద్యోగ నియామకాల విషయంలో పదేళ్లలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రతిష్ట దిగజారిందని చెబుతూ దాని ప్రతిష్టను కాపాడటానికి తీసుకున్న చర్యలను తెలియజేశారు. పేపర్ లీకేజీలతో అప్రతిష్టపాలైన పరిస్థితి నుంచి ఒక్కొక్కటిగా సమస్యలను పరిష్కరిస్తూ పోటీ పరీక్షలను నిర్వహిస్తూ, ప్రజాప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాది కాలంలో 57 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేసిన చరిత్ర దేశంలో ఏ రాష్ట్రానికి లేదన్నారు. తెలంగాణ నిరుద్యోగ రేటు కూడా తగ్గిందని గణాంకాలు వివరించారు. విద్యా రంగాన్ని పట్టించుకోని కారణంగా గత పదేండ్లలో ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు తగ్గిపోయిందని, ఆ పరిస్థితిని చక్కదిద్దడానికి డీఎస్సీ నిర్వహించి 11 వేల టీచర్ పోస్టులను భర్తీ చేయడం, పదోన్నతులు కల్పించడం, బదిలీల ప్రక్రియ వంటి అనేక కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. పాఠశాలలను మెరుగుపరచడానికి అవసరమైతే చట్ట సభల్లో ప్రత్యేకంగా చర్చ చేసి అవసరమైన చర్యలను తీసుకుందామని అన్నారు. పూర్తి నిర్లక్ష్యంలోకి నెట్టబడిన గురుకులాల్లో ఏండ్ల కొద్ది పెంచని డైట్, కాస్మొటిక్ చార్జీలను పెంచామని చెప్పారు. నిరంతరం రాష్ట్ర రక్షణలో నిమగ్నమవుతున్న పోలీసు కుటుంబాల పిల్లల కోసం సైనిక్ స్కూల్ తరహాలో ప్రత్యేక స్కూల్‌ను ప్రారంభించడం వంటి అనేక చర్యలను వివరించారు. రాష్ట్రం కేంద్రంతో సత్సంబంధాలు కొనసాగిస్తుందని, దేశ ప్రధానమంత్రి గారితో సహా ఢిల్లీ వెళ్లి అనేక మంది కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్రానికి రావలసిన ప్రాజెక్టులు, నిధుల గురించి అడిగిన వివరాలను సభ ముందు పెట్టారు. ఏఏ మంత్రులను కలిసిందీ ఏ ఏ ప్రాజెక్టుల కోసం సహకరించాలని కోరిందీ విడమరిచారు. హైదరాబాద్ చారిత్రాత్మక లాల్ దర్వాజ ఆలయ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి ప్రత్యేక నిధుల నుంచి రూ.20 కోట్లు కేటాయిస్తున్నట్టు ప్రకటించారు. ఇటీవలే ఉస్మానియా ఆసుపత్రికి శంకుస్థాపన చేసిన విషయాన్ని చెప్పారు. వరంగల్‌కు విమానాశ్రయం సాధించినట్టుగానే ఆదిలాబాద్, రామగుండం, నిజామాబాద్ విమానాశ్రయాల సాధన కోసం కృషి చేస్తామన్నారు. 2022 లో ఉభయ సభల్లో గవర్నర్ గారి ప్రసంగం లేకుండానే బడ్జెట్ సమావేశాలను ప్రారంభించారని, 2023 బడ్జెట్ సమావేశాల సందర్భంగా కూడా అలాంటి ప్రయత్నం జరగ్గా, న్యాయస్థానం జోక్యంతో విధిలేని పరిస్థితిలో గవర్నర్ ప్రసంగానికి అప్పటి ప్రభుత్వం అనుమతినిచ్చిదని గుర్తుచేస్తూ, ప్రజాస్వామ్యంలో ఇలాంటి చర్యలు మంచిది కాదన్నారు. రాజ్యాంగ సంస్థలైన కేంద్రం, గవర్నర్, న్యాయ వ్యవస్థ, ఎన్నికల వ్యవస్థ... రాష్ట్రాలు అన్నింటితో సత్సంబంధాలను ఏర్పాటు చేసుకుని వ్యవస్థలను గౌరవించుకోవాలని చెప్పారు. ప్రజాస్వామిక సంప్రదాయాలకు కట్టుబడి తమ ప్రభుత్వం నిర్వహిస్తున్న శాసనసభ సమావేశాల్లో సూచనలు, సలహాలు ఇచ్చిన సభ్యులందరికీ ముఖ్యమంత్రి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

---

## సిఎం రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలి:ఎంఎల్‌సి కవిత



**అక్షర వేదం/హైదరాబాద్, మార్చి 15:**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాజీ సిఎం కె.చంద్రశేఖర్‌రావు నుద్దేశించి మాట్లాడిన మాటలకు క్షమాపణ చెప్పాలని ఎమ్మెల్సీ కె.కవిత డిమాండ్ చేశారు. శనివారం శాసనమండలి మీడియా పాయింట్‌లో ఆమె మాట్లాడుతూ బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ సిఎం కెసిఆర్‌పై ఉపయోగించిన మాటలను ముఖ్యమంత్రి వెనక్కి తీసుకోవాలని సూచించారు. మనమంతా కర్మ సిద్ధాంతాన్ని నమ్మేవాళ్లం, ఇవాళ ఏం చేస్తామో మళ్ళీ అది మనకు వాపస్ వస్తుంది, గత ఐదారేండ్లు కాంగ్రెస్ వాళ్లు చేసిన పనే తిరిగి వాళ్లకు చుట్టుకుంటున్నది అని కవిత వ్యాఖ్యానించారు. శాసనమండలిలో ప్రతిపక్ష నేత మధుసూధనా చారికి మాట్లాడే అవకాశం ఇవ్వకుండా ప్రభుత్వం వివక్ష చూపిస్తున్నదని ఆమె విమర్శించారు. బిఆర్‌ఎస్ పార్టీ హుందాగా రాజకీయాలు చేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రయోగించిన భాషను తాము ప్రయోగించలేమన్నారు.

## కేసీఆర్ అసెంబ్లీకి వస్తే కృష్ణా జలాలపై చర్చ పెడదాం

● కేసీఆర్‌కు సీఎం రేవంత్‌రెడ్డి సవాల్



**అక్షర వేదం/హైదరాబాద్, మార్చి 15:** మాజీ ముఖ్యమంత్రి, బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చినప్పుడే కృష్ణా జలాలపై చర్చ పెడదామని అన్నారు. తాము తప్పు మాట్లాడినట్లు తేలితే క్షమాపణలు చెప్పేందుకు కూడా సిద్ధమని స్పష్టం చేశారు. శనివారం అసెంబ్లీలో సీఎం మాట్లాడుతూ.. ఎమ్మెల్యేగా కేసీఆర్‌కు రూ.54.84 లక్షల జీతం ఇచ్చారని.. కానీ ఇప్పటి వరకు కేసీఆర్ రెండు సార్లు మాత్రమే అసెంబ్లీకి వచ్చారని తెలిపారు. రోజా ఇంట్లో కేసీఆర్ రొయ్యల పులుసు తిని.. రాయలసీమను రతనాల సీమ చేస్తామన్నారని గుర్తుచేశారు. ఒక్కసారి రొయ్యల పులుసు పెడితేనే రాయలసీమను రతనాల సీమ చేస్తా అని అన్నారని.. కానీ గుండెల్లో పెట్టుకుని మహబూబ్‌నగర్ ప్రజలు రాజకీయ భిక్షపెడితే గుండెల మీద తంతారా అని, ఎంపీగా గెలిపించిన పాలమూరు ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. కేసీఆర్ హయాంలోనే సాగర్‌కు సీఆర్‌పీఎఫ్ బలగాలు వచ్చాయని చెప్పుకొచ్చారు. అప్పుడు సైలెంట్‌గా ఉన్న బీఆర్‌ఎస్.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తప్పుబడుతోందంటూ రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కృష్ణా నీటి విషయంలో రాష్ట్రానికి మరణశాసనం రాశారన్నారు. కేసీఆర్ కేంద్రమంత్రిగా ఉన్నప్పుడే పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యాన్ని పెంచారని గుర్తుచేశారు. కమీషన్ల కోసమే జూరాల నుంచి తీసుకోవాల్సిన నీళ్లను శ్రీశైలం బ్యాక్ వాటర్ ద్వారా తీసుకుంటామన్నది నిజం కాదా అని నిలదీశారు. ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ ఉమ్మడి రాష్ట్రంలోనే 20 కి.మీ మేర పూర్తి చేశారని తెలిపారు. కేసీఆర్ పాలనలో ప్రాజెక్ట్ పనులే చేపట్టలేదన్నారు. ఎస్‌ఎల్‌బీసీ ప్రమాదంపై సానుభూతి చూపించాల్సిన బీఆర్‌ఎస్ నేతలు పైశాచిక ఆనందం పొందుతున్నారంటూ మండిపడ్డారు. 'మీ స్ట్రేచర్ గురించి ఉన్న ఆలోచన స్టేట్ ఫ్యూచర్ మీద లేదా. బీఆర్‌ఎస్ ఇప్పుడు మార్చురీలో ఉందని అన్నా.. తప్పేముంది. నేను కేసీఆర్‌ను కించపరిచినట్టు కేటీఆర్, హరీష్ రావు విమర్శిస్తున్నారు. కేసీఆర్ వందేళ్లు జీవించి ప్రతిపక్షంలోనే ఉండాలని కోరుకుంటున్నా' అంటూ సీఎం వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగ స్ఫూర్తితోనే వ్యవస్థలు ఏర్పడ్డాయని సీఎం అన్నారు. 2022 బడ్జెట్ సమావేశాలు గవర్నర్ ప్రసంగం లేకుండానే ప్రారంభించారని గుర్తుచేశారు. ప్రభుత్వాలు వ్యక్తుల ఆస్తి కాదన్నారు. బలహీనవర్గాలకు చెందిన మహిళా గవర్నర్‌ను బీఆర్‌ఎస్ ప్రభుత్వం అవహేళన చేసిందంటూ వ్యాఖ్యలు చేశారు సీఎం. అయితే సీఎం మాట్లాడుతున్న సమయంలోనే బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు సభ నుంచి వాకౌట్ చేశారు. కేసీఆర్‌పై సీఎం వ్యాఖ్యలకు నిరసనగా వాకౌట్ చేశారు. కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం ప్రసంగాన్ని వినబోమని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు స్పష్టం చేశారు. దీనిపై సీఎం స్పందిస్తూ.. బీఆర్‌ఎస్ నేతలు ఇలాగే వ్యవహరిస్తే రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సున్నానే మిగులుతుందంటూ ఎద్దేవా చేశారు. కేబినెట్ ఆమోదం పొందిన అంశాలే గవర్నర్ ప్రసంగంలో ఉంటాయని తెలిపారు. కనీస అవగాహన లేకుండా విపక్ష నేతలు మాట్లాడుతున్నారన్నారు. ప్రజల కోసం విపక్షాలు సూచనలు చేస్తే స్వీకరిస్తామన్నారు. గత ప్రభుత్వం కేబినెట్ ఆమోదం లేకుండానే గవర్నర్ ప్రసంగం ఉందా అని ప్రశ్నించారు. బీఆర్‌ఎస్‌కు గవర్నర్ వ్యవస్థపై నమ్మకం లేదన్నారు. అప్పులతోనే రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తెలిపారు. మొదటి ఏడాదిలోనే రూ.20 వేల కోట్లకుపైగా రుణమాఫీ చేశామన్నారు. మార్చి 31 నాటికి రైతులందరికీ రైతు భరోసా ఇస్తామని స్పష్టం చేశారు. భూమి లేని రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తున్నామన్నారు. రైతుల నుంచి ధాన్యం మొత్తాన్ని కొనుగోలు చేస్తామని వెల్లడించారు. సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇచ్చామన్నారు. గతంలో ఎక్కడ పంట పండినా కాళేశ్వరం వల్లే అన్నారని.. కానీ కాళేశ్వరం నీళ్లు లేకున్నా రికార్డ్ స్థాయిలో ధాన్యం పండిందని తెలిపారు. గత ప్రభుత్వం మిల్లర్లతో కుమ్మక్కై రైతులకు అన్యాయం చేసిందన్నారు. వరి వేసుకుంటే ఉరి వేసుకున్నట్టే అని కేసీఆర్ అనలేదా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.

## అసెంబ్లీలో పల్లా X భట్టి

(మొదటి పేజీ తరువాయి)

దాడి చేస్తోందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆరోపణలపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పందిస్తూ విద్యాసంస్థలు నడుపుతున్న పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రభుత్వానికి మంచి సలహాలు ఇస్తారని ఆశించామని, ఆయన మాత్రం అర్థంపర్థంలేని విమర్శలు చేస్తున్నారని అన్నారు. వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలంటూ పల్లాకు హితవు పలికారు. ఉస్మానియా యూనివర్సిటీకి తొలిసారి దళిత వీసీని నియమించామని, మహిళా వర్సిటీకి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టామని గుర్తుచేశారు. గత ప్రభుత్వంలో భాగస్వామి అయిన పల్లా రాజేశ్వర్ రెడ్డి ఏనాడైనా మహిళా యూనివర్సిటీని సందర్శించారా అని నిలదీశారు. విద్యాశాఖపై సమీక్ష జరపడానికి సీఎం రేవంత్ రెడ్డికి సమయంలేదంటూ పల్లా చేసిన ఆరోపణలను భట్టి విక్రమార్క కొట్టిపారేశారు. విద్యాశాఖలో తమ ప్రభుత్వం భారీగా ఉద్యోగాలు కల్పించిందని చెప్పారు.**2 లక్షల మంది విద్యార్థులు బడి మానేశారు: పల్లా రాజేశ్వర్‌రెడ్డి..** గత ప్రభుత్వ హయాంలో (2014– నుంచి 2023 వరకు) 30మందికి పైగా వీసీలను నియమించినట్లు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. విద్యాశాఖపై ప్రభుత్వం దృష్టిపెడితే రాష్ట్రవ్యాప్తంగా వెయ్యికి పైగా పాఠశాలలు ఎందుకు మూతపడ్డాయని ప్రశ్నించా రు. దాదాపు 2లక్షల మంది విద్యార్థులు ఎం దుకు బడి మానేశారని నిలదీశారు. పేర్లు మార్చడం వంటి చిన్న చిన్న పనులను పెద్దగా చెప్పుకోవడం మాని విద్యాశాఖలో సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేయాలన్నారు. పొరుగు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పినట్లే కేఆర్‌ఎంబీ నడుస్తోందని ఆరోపించారు. మనకు హక్కుగా రావాల్సిన నీటి వాటాపై పోరాడాలని సీఎం రేవంత్‌రెడ్డికి పల్లా రాజేశ్వర్‌రెడ్డి సూచించారు.

## కాంగ్రెస్ పాలనలో తెలంగాణకు అన్యాయం : హరీశ్‌రావు

(మొదటి పేజీ తరువాయి)

అసెంబ్లీని స్థంభింపజేశామని గుర్తుచేశారు. తెలంగాణ కోసం తాము ఆ రోజు ఆరు మంత్రి పదవులు వదులుకున్నామని చెప్పారు. మంత్రి ఉత్తమ్ ఏపీ సీఎం చంద్రబాబు దగ్గరకు వెళ్లి భోజనం చేసి వచ్చారు.. కృష్ణ నీటిలో తెలంగాణకు అన్యాయం చేశారని హరీష్‌రావు మండిపడ్డారు. ఆ తర్వాత ఉత్తమ్ కుమార్ రెడ్డి శ్రీశైలం ఖాళీ చేసే లాగా ద్రోహం చేశారని హరీష్‌రావు విమర్శించారు. సెక్షన్ 3ను సాధించింది కేసీఆర్ అని గుర్తుచేశారు. 573 టీఎంసీల నీళ్లు సెక్షన్ 3 ద్వారా తెచ్చింది తామేనని చెప్పారు. ద్రోహ చరిత్ర ఉత్తమ్‌ది.. త్యాగ చరిత్ర బీఆర్‌ఎస్‌ది అని ఉద్ఘాటించారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై స్టే తెచ్చింది బీఆర్‌ఎస్ అని తెలిపారు. నల్గొండలో పంటలు ఎండిపోవడానికి కాంగ్రెస్ కారణం.. కృష్ణ నీళ్లను సముద్రంలో కలిపారని ధ్వజమెత్తారు. కేసీఆర్ సీతారామ ప్రాజెక్టు కట్టడం వల్ల ఖమ్మం జిల్లాకు నీళ్లు ఇవ్వగలిగామని గుర్తుచేశారు. హుజూర్ నగర్‌ను ముంపునకు గురి చేసి ఆంధ్రాలో మూడో పంటకు నీళ్లు ఇచ్చారని ఆరోపించారు. పులిచింతల నిర్వాసితులకు వందల కోట్ల రూపాయలు ఇచ్చి కాపాడుకున్నామని హరీష్‌రావు పేర్కొన్నారు.

## వాస్తవాలు చెబితే బిఆర్‌ఎస్ తట్టుకోవడం లేదు

● అందుకే ఆగీ చేయాలని చూస్తున్నారు: మంత్రి సురేఖ



**అక్షర వేదం/హైదరాబాద్, మార్చి 15:**తెలంగాణ శాసన మండలిలో బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీల తీరుపై రాష్ట్ర మంత్రి కొండా సురేఖ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వాస్తవాలను తెలుసుకోవడానికి బీఆర్‌ఎస్ భయపడుతోందని, ప్రజల ముందు తాము చేసిన తప్పులు బయటపడుతాయనే భయంతోనే అసలు విషయాలను దాచిపెట్టాలని ప్రయత్నిస్తున్నారని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతున్న సమయంలో అడ్డుపడుతూ బీఆర్‌ఎస్ సభ్యులు అనవసరంగా అర్థం లేకుండా వ్యవహరించడం సబబు కాదని, ప్రజలు ఈ వ్యవహారాన్ని గమనిస్తున్నారని అన్నారు. 'బీఆర్‌ఎస్ సభ్యులు నిజాలను తెలుసు కోవాలంటే భయపడుతున్నారు. వారికీ వాస్తవాలు ఎదుర్కొనే ధైర్యం లేదు. అందుకే అసలు విషయాలను వినకుండా తప్పించుకోవడానికి ప్రయత్నిస్తున్నారు,' అని కొండా సురేఖ అన్నారు. 'సభా సాంప్రదాయాలకు విరుద్ధంగా ప్రవర్తించడం సరైంది కాదు. నిరసన తెలుపాలంటే వాకౌట్ చేసి వెళ్లాలి, కానీ సభలోనే అరుస్తూ నినాదాలు చేయడం అసంబద్ధం. ఇది అసలు ప్రజాస్వామ్యానికి తగిన విధానం కాదని ఆమె అన్నారు.అంతకుముందు, సీఎం రేవంత్ రెడ్డి శాసన మండలిలో ప్రసంగిస్తున్న సమయంలో బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీలు నిరసన వ్యక్తం చేశారు. ఆయన ప్రసంగాన్ని అడ్డుకునేందుకు విస్తృతంగా నినాదాలు చేశారు. దీంతో అసెంబ్లీలో ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అనేక విషయాలను ప్రజలకు వివరించేందుకు ప్రయత్నించారు. అయితే, ఆయన ప్రసంగానికి అడ్డు తగిలేందుకు బీఆర్‌ఎస్ సభ్యులు ప్రయత్నించడం తీవ్ర విమర్శలకు దారి తీసింది.'నిజాలను దాచిపెట్టాలనే ఉద్దేశంతోనే బీఆర్‌ఎస్ సభ్యులు సభలో గందరగోళం సృష్టిస్తున్నారు. సభను అడ్డుకునే ధోరణిని ప్రజలు గమనిస్తున్నారు,' అని కొండా సురేఖ హెచ్చరించారు. 'ఇకనైనా బీఆర్‌ఎస్ సభ్యులు తమ వైఖరిని మార్చుకోవాలి. ప్రజాస్వామ్య విలువలను గౌరవిస్తూ సభా విధులను కాపాడాలి.' అని ఆమె అన్నారు.



## కాన్షిరాం జయంతి దినోత్సవం

**అక్షర వేదం/జయశంకర్ జిల్లా:** భూపాల్ పల్లి లో,సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.విశారదన్ మహారాజ్ ఆదేశాలనుసారాం, భూపాలపల్లి జిల్లా కేంద్రంలో భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యం లో, కాన్షిరాం 91వ జయంతి మరియు ధర్మ సమాజ్ పార్టీ 2 వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు అంబేద్కర్ సెంటర్ వద్ద కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్య క్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు చిట్యాల శ్రీనివాస్,జిల్లా ప్రధాన కార్యదర్శులు కండే రవి,మంద రమేష్,జిల్లా నాయకులు బొజ్జపల్లి మహర్షి, ఎమ్ జె ఎస్ కన్వీనర్ బోయిని జగన్ మహారాజ్, డి ఎస్ యు జిల్లా కన్వీనర్ దూడపాక శ్రీకృష్ణ , కాటారం మండల అధ్యక్షులు కోరాళ్ల శ్యామ్,ఘనపూర్ మండల కన్వీనర్ కుర్రి స్వామి,మొగుళ్ళపల్లి మండల అధ్యక్షులు దూడపాక రాజు మాహాముత్తారం మండల అధ్యక్షులు నరసింహ,భూపాలపల్లి మండల నాయకులు బండారి దశరతం, మండలాల నాయకులు కుమార్,పంగ మహేష్ పాల్గొన్నారు.


## లారీని ఆటో ఢీకొట్టిన ఘటనలో ఆల్ఫోర్స్ విద్యార్థులకు గాయాలు



**అక్షర వేదం/సుల్తానాబాద్:** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం చిన్నకల్వల వద్ద రాజీవ్ రహదారిపై శనివారం రోడ్డు ప్రమాదం సంభవించింది రోడ్డుపై ఆగి ఉన్న లారీని ఆటో ఢీకొట్టడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో సుల్తానాబాద్ ఆల్ ఫోర్స్ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న పెద్దపల్లికి చెందిన 8 మంది విద్యార్థులకు గాయాలయ్యాయి. ఐదుగురు విద్యార్థులు పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు , తీవ్ర గాయాలయినా ఆదిత్య అనే విద్యార్థిని కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. ప్రతిరోజు వచ్చే ఆటో రాకపోవడంతో, సుల్తానాబాద్ బస్టాండ్ వద్ద విద్యార్థులు రన్నింగ్ ఆటో ఎక్కినట్లు తెలిసింది. సంఘటన స్థలానికి సుల్తానాబాద్, పెద్దపల్లి పోలీసులు చేరుకొని, క్షతగాత్రులను పెద్దపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

## ఘనంగా కాన్షీరాం జయంతి వేడుకలు

**అక్షర వేదం/మంచిర్యాల:** బీఎస్పీ వ్యవస్థాపకుడు దివంగత కాన్షీరాం జయంతి వేడుకలు మంచిర్యాల జిల్లాలోని అంబేద్కర్ చౌరస్తాలో శనివారం ఘనంగా నిర్వహించారు. బీఎస్పీ చెన్నూరు నియోజకవర్గ అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బీఎస్పీ, దళిత ప్రజా సంఘాల నాయకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి మిఠాయిలు పంచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దళితుల అభివృద్ధికి కాన్షీరాం ఎనలేని కృషిచేశారని, దేశంలో అంబేద్కర్‌కు నిజమైన వారసుడు కాన్షీరామేనని అన్నారు. ఓటు ద్వారా సమాజంలో మార్పు, అధికారం సాధించవచ్చని నిరూపించారని కొనియాడారు. ఆయన బాటలో నడిస్తేనే దళితుల బతుకులు మారుతాయని, ఆ దిశగా పయనించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో,బెల్లంపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు దాగం శ్రీనివాస్, మందమర్రి పట్టణ అధ్యక్షుడు గాజుల శంకర్, మంచిర్యాల పట్టణ నాయకులు మడిపల్లి రాములు, జిల్లా నాయకులు చెన్నూరి రాజు, కుమ్మరి కృష్ణ చైతన్య, సుందిళ్ల అశోక్, బేడ్డల రవి, తదితరులు పాల్గొన్నారు.



## జోగులాంబ గద్వాల్ జిల్లా కేంద్రంలో ఎమ్ఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు

- ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ పోగుల రాజేష్ మాదిగ అధ్యక్షతన
- ముఖ్య అతిథులుగా టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు
- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు బి.శంకర్ మాదిగ




**అక్షర వేదం/జోగులాంబ గద్వాల ప్రతినిధి:** జోగులాంబ గద్వాల్ జిల్లా కేంద్రంలోని రాజీవ్ మార్గ్ దగ్గర 4వ,రోజు ఎమ్మార్పీఎస్ నాయకుల ఆద్వర్యంలో చేస్తున్న రిలే నిరాహార దీక్షలక దీక్ష శిబిరానికి చేరుకొని మద్దతు తెలుపుతూ సంఘీభావం ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టం వచ్చేంత వరకు ఎలాంటి పరీక్ష ఫలితాలను విడుదల చేయవద్దని వెంటనే అసెంబ్లీలో ఎస్సీ ఎబిసిడి వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తూ గజిట్ ను విడుదల చేయాలి. ఎబిసిడి వర్గీకరణ జరిగిన తర్వాతనే అన్ని ప్రభుత్వ ఉద్యోగాల ఫలితాలను ప్రకటించాలి,%ు౯ూజ% తీసుకున్న నిర్ణయాన్ని వెనుకకు తీసుకోవాలి. గత సంవత్సరం ఆగస్టు 01న భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణ చేసుకునే అధికారాలు రాష్ట్రలకు ఉంటుదని ప్రకటించిన వెంటనే నిండు అసెంబ్లీ సాక్షిగా మాట్లాడిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్గీకరణ అమలు చేయకుండా మాదిగలను మోసం చేస్తున్నాడు. డా. జస్టిస్ షమిమ్ అక్తర్ కమిషన్ లో లోపాలను సవరణ చేసి ఈ తెలంగాణ రాష్టంలో మాదిగలు ముప్పై రెండు లక్షలకుపైగా ఉన్న మాదిగలకు రావాల్సింది 11 శాంతం అయినప్పటికీ 9 శాతానికి కుదించారు. మాదిగలను తక్కువ జనాభా చూపెడుతూ మాకు రావాల్సిన వాటాను మాల కులానికి దొచిపెడుతుంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వపై అగ్రహం వ్యక్తం చేయడం జరిగింది. మాదిగ మరియు మాదిగ ఉపకులాలకు సమ న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఎస్సీలను ఎబిసి లుగా వర్గీకరణ చేసినారు. దీనిని మేము పూర్తిగా వ్యతిరేకిస్తున్నాము దీనిని వెంటనే రద్దుచేసి ఎబిసిడి లుగా వర్గీకరణ చేయాలి ,అలా చేయని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ ఆద్వర్యంలో ఆమరణ దీక్షలకు సిద్దపడుతామని రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో మాదిగలు తగిన మూల్యం చెల్లిస్తారని ఆయన కాంగ్రెస్ ప్రభుత్వ%శీ%పై మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు సీనియర్ నాయకులు అశోక్ మాదిగ, అడ్డాకుల మోషన్న మాదిగ, ఆంజనేయులు మాదిగ,జిల్లా కో కన్వీనర్ లు గంజిపేట్ పరుష, బండారి డేవిడ్, గట్టు మండల అధ్యక్షులు బల్గేర ఏసన్న మాదిగ, మల్దకల్ మండల మాజీ అధ్యక్షులు తిమ్మన్న మాదిగ, కె. టి.దొడ్డి మండల ఇంచార్జి గువ్వలదిన్నె జంబయ్య మాదిగ, ఐజ హనుమంతు, మైనార్టీ నాయకులు టవర్ మగ్బులు, మున్నూరు కాపు సంఘం నాయకులు సీసాల వెంకటరెడ్డి, వి ఎచ్ పి ఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు, బి. కె. నరసింహులు వి ఎచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు, ఎం.డి.అబ్దుల్ శుభాన్, ఎం.డి.అరీఫ్,తిమ్మారెడ్డి,వి ఎచ్ పి ఎస్ మహిళా విభాగం సినియర్ నాయకురాలు మంజుల,తిరుపతమ్మ ,మహేశ్వరి,మసీదు తాయప్ప, నక్కలి నరసింహులు,పాంటన్న, లక్ష్మన్న,నాగరాజు,జయన్న, రంగప్ప, మాషప్ప,గోపి, వెంకట్ రమణ తదితరులు పాల్గొన్నారు

## ఆదివాసిల సంక్షేమం పోలీసుల ధ్యేయం

- వారి కుటుంబాలకు అండగా ఉంటామ్: మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్



**అక్షర వేదం/రామగుండం కమిషనరేట్ :మార్చి 15:** రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు మంచిర్యాల జోన్ మాదారం పోలీస్ స్టేషన్ పరిధిలోని నర్సాపూర్ (బెజ్జల) గ్రామంలో తాండూర్ సర్కిల్ పోలీసుల ఆధ్వర్యంలో రాబిన్ హుడ్ ఆర్మీ హైదరాబాద్, స్లోమ్యాన్ వారి సహకారంతో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం లో భాగంగా "పోలీస్ మీకోసం" కార్యక్రమం నిర్వహించిన కార్యక్రమంలో మంచిర్యాల్ డిసిపి ఏ. భాస్కర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో త్రీ ఇంక్లైన్, ఫైవ్ ఇంక్లైన్, నర్సాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని గూడెం లకు చెందిన 365 కుటుంబాలకు నిత్యవసర వస్తువులు అందజేయడం జరిగినది.ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ... పోలీసులు ప్రజల కోసమే పనిచేస్తున్నారన్నారు. ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాల ప్రజలతో పోలీసు అనుసందంగా ఉండడం వారికి విద్య,వైద్య సదుపాయాలు అందేలాగ అండగా ఉండే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం వారి పరిస్థితులు మెరుగుపడ్డాయని తెలిపారు. గిరిజనుల శ్రేయస్సుకు పోలీసులు ఎప్పుడు కృషి చేస్తారన్నారు. గిరిజనుల అమాయకత్వాన్ని ఆశ్రయ చేసుకుని కొన్ని సంఘవిద్రవశక్తులు ప్రలోభాలకు గురిచేసి చెడు మార్గాల వైపు ప్రోత్సహించేలా చేస్తారని ప్రలోభాలకు లోబడకుండా మంచి మార్గం ఎంచుకొని సమాజ శ్రేయస్సు కృషి చేయాలన్నారు. ఆదివాసి గిరిజనులతో కలిసి సహాపంక్తి భోజనాలు చేశారు. గత సంవత్సరంలో రాబిన్ ఫుడ్ ఆర్మీ హైదరాబాద్ వారి సహకారంతో 69 కుటుంబాలకి నిత్యవసర వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసిపి రవికుమార్, తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి, మాదారం ఎస్సై సౌజన్య, తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్, కన్నెపల్లి ఎస్సై గంగారం, భీమిలి ఎస్సై విజయ్ కుమార్, రాబిన్ వుడ్ ఆర్మీ హైదరాబాద్ సంబంధించిన సభ్యులు పాల్గొన్నారు.

## ఖనిలో సీఎంపై ఫిర్యాదు చేసిన బిఆర్ఎస్

- పొలిటికల్ మెచ్యూరిటి లేకనే మార్చురీ వ్యాఖ్యలు మాజీ ఎమ్మెల్యే చందర్



**అక్షరవేదం/గోదావరిఖని: మార్చి 15:** సభ్యసమాజం సిగ్గుపడెలా సిఎం రెవంత్ మాటాలు, పొలిటికల్ మెచ్యూరిటి లేకనే మార్చురీ వ్యాఖ్యలు మాట్లాడుతున్నారని మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేసు నమోదు చేయాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం గోదావరిఖని వన్ టౌన్ పోలీస్టేషన్లో సీఎం రేవంత్ రెడ్డిపై ఫిర్యాదు చేశారు. ముఖ్యమంత్రి హెూదాలో ఉండి సభ్య సమాజం తలదించుకునేలా కేసీఆర్ పై మాట్లాడిన తీరును ఖండిస్తున్నామన్నారు. మాజీ సిఎం కేసీఆర్ పై ముఖ్యమంత్రి రెవంత్ చేసిన వ్యాఖ్యలు తెలంగాణ సమాజం క్షమించరన్నారు. తెలంగాణ ఉద్యమకారులను రెచ్చగొట్టే విధంగా శాంతి భద్రత లకు విఘాతం కలిగించేలా మాట్లాడటం దారుణం అన్నారు. రక్తపు చుక్కలు నెల రాలకుండా తెలంగాణ రాష్ట్రం సాధించిన వాళ్లమని రెవంత్ రెడ్డి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు మూల విజయ రెడ్డి, పెంట రాజేష్, గోపు ఐలయ్య యాదవ్, పాముకుంట్ల భాస్కర్, గాదం విజయ, బాదే అంజలి, సమ్మెట స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## బొగ్గుగనుల వేలంపై కార్మిక అవగాహన కల్పించాలి: ఐఎన్టియుసి

- యూనియన్ వికేంద్రీకరణపై దృష్టి సారించాలి: జనప్రసాద్



**అక్షర వేదం/గోదావరిఖని: మార్చి15:** రామగుండం రీజియన్ ఐఎన్టియుసి ముఖ్య నాయకుల సమావేశం శనివారం గోదావరిఖని జనక్ భవన్‌లో నిర్వహించారు. యూనియన్ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ, రీజియన్‌లోని అన్ని ఏరియా, పిట్ కమిటీల నిర్మాణం, బలోపేతం చెయ్యాలని, యూనియన్ బలోపేతం కోసం గనుల వద్ద బాయి బాట నిర్వహించి కార్మికులకు బొగ్గు గనుల వేలం గురించి అవగాహన కల్పించాలన్నారు. త్వరలో సింగరేణి రణభేరి యాత్ర, సింగరేణి తల్లి విగ్రహ ప్రతిష్ఠాపనపై చర్చించారు. యూనియన్ వికేంద్రీకరణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ సమావేశంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్లు నరసింహ రెడ్డి, ధర్మపురి, జనరల్ సెక్రటరీలు లక్ష్మీపతి గౌడ్, వికాస్ కుమార్ యాదవ్, మహిళా అధ్యక్షురాలు శేషా రత్నం, ఆర్జీ1 వైస్ ప్రెసిడెంట్ సదానందం, ఆర్జీ2 వైస్ ప్రెసిడెంట్ శంకర్ నాయక్, ఆర్జీ3 వైస్ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు దాస్, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ సత్యనారాయణ రెడ్డి, రీజినల్ జనరల్ సెక్రటరీ ఆరెపల్లి శ్రీనివాస్, మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ పోతరబోయిన సమ్మయ్య, జాయింట్ జనరల్ సెక్రటరీలు గడ్డం కృష్ణ, దేవులపల్లి రాజేందర్, బత్తుల పోచయ్య, గండ్ర దామోదర్, డిప్యూటీ జనరల్ సెక్రటరీలు సంపత్ రెడ్డి, భీమిని సత్యనారాయణ, బేబీ శ్రీనివాస్, సెంట్రల్ సెక్రటరీలు రామారావు, నవీన్ కుమార్, సాయి కృష్ణ, పుట్ట రమేష్, మంద రమేష్, మహిళా నాయకురాలు శ్రీమతి రెడ్డి, సుశీల, లలిత శ్రీతో పాటు సెంట్రల్ కమిటీ నాయకులు పాల్గోన్నారు.

## పారిశుధ్య కార్మికులు పీపీఈ కిట్స్ ధరించాలి: అదనపు కలెక్టర్ అరుణశ్రీ



**అక్షరవేదం/గోదావరిఖని: మార్చి15:** రామగుండం, ఎన్టిపిసి లోని ఈడిసి ఆడిటోరియంలో శనివారం నగరపాలక సంస్థలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు పారిశుధ్య నిర్వహణలో అలసత్వం లేకుండా నిబంధనల మేరకు రక్షణ పరికరాలు ధరించి రక్షణతో విధులు నిర్వహించాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణ శ్రీ మాట్లాడుతూ, స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా సర్వేక్షన్ క్యాటగిరి వారిగా మార్క్ లను వివరించారు. పారిశుధ్య కార్మికులు తప్పనిసరిగా పీపీఈ కిట్స్ ధరించాలని అన్నారు. పీ.పీ.ఈ. కిట్స్ ధరించకపోవడం వల్ల కలిగే నష్టాలు, అనర్థాలను అదనపు కలెక్టర్ వివరించారు. పారిశుధ్య కార్మికులకు అవసరమైన వస్తువులు, చీరలు, టవల్స్ ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రామగుండం కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ వెంకటస్వామి, ఈఈ రామణ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 'స్మార్ట్ క్లాస్‌రూమ్' కార్యక్రమాన్ని ప్రారంభించిన ఇండస్ టవర్స్



**హైదరాబాద్, మార్చి 15 (అక్షర వేదం) :** ప్రపంచంలోని అతిపెద్ద టెలికాం మౌలిక సదుపాయాల కంపెనీలలో ఒకటైన ఇండస్ టవర్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖ సహకారంతో విజయనగరంలో స్మార్ట్ క్లాస్‌రూమ్ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ఆ సంస్థ ప్రతినిధులు శనివారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ఏపీలోని సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, జిల్లా విద్యాశాఖాధికారి(డిఈవో) యు.మాణిక్యం నాయుడు విజయనగరం జిల్లాలోని 10 ప్రభుత్వ పాఠశాలల్లో స్మార్ట్ క్లాస్‌రూమ్ సౌకర్యాలను ప్రారంభించినట్లు తెలిపారు. ఇండస్ టవర్స్ సంస్థ యొక్క ప్రధాన సీఎస్ఆర్ కార్యక్రమం 'సాక్షం'లో భాగమైన ఈ చొరవ తరగతి గదులను డిజిటల్ మౌలిక సదుపాయాలతో సన్నద్ధం చేయడం, విద్యావేత్తలు, విద్యార్థులకు సమగ్ర శిక్షణ అందించడం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు.

## ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకున్న దాసరి రోహిత్ కుమార్ యాదవ్

- అభినందించిన బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్




**హైదరాబాద్, మార్చి 15 (అక్షర వేదం) :** కర్ణాటక రాష్ట్రంలో ఎస్ బీఐ బ్యాంక్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న దాసరి రోహిత్ కుమార్ యాదవ్ కు శనివారం దావనగిరిలో ఎస్ బీఐ ప్రాంతీయ కార్యాలయంలో ఎస్.బీ.ఐ బ్యాంక్ అధికారులు దాసరి రోహిత్ కుమార్ యాదవ్ కు ఉత్తమ ఉద్యోగి అవార్డును అందుకున్న దాసరి రోహిత్ కుమార్ యాదవ్ ను బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ అభినందించారు. రోహిత్ కుమార్ యాదవ్ కు ఉత్తమ ఉద్యోగిగా అవార్డు రావడంతో కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా దాసరి రోహిత్ యాదవ్ మాట్లాడుతూ తన సేవలను గుర్తించి ఉత్తమ ఉద్యోగి అవార్డును ఇచ్చిన ఎస్ బీఐ బ్యాంక్ ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# 122 మంది ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు సహాయ ఉపకరణాల పంపిణీ: విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శారద



**అక్షర వేదం/సుల్తానాబాద్:** శనివారం సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అలింకో సంస్థ,విద్యాశాఖ సంయుక్తంగా ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు సహాయ ఉపకరణాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా విద్యా శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శారద మాట్లాడుతూ,122మంది అర్హత కల ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు వివిధ రకాల సహాయ ఉపకరణాలు అందించడం జరిగిందని అన్నారు.సహాయ ఉపకరణలలో వీల్ చైర్లు, ట్రై సైకిల్లు,చెవిటి మిషన్లు రోలాటర్, టి.ఎల్.ఎమ్ కిట్లు మొదలైన ఉపకరణాలు ఉన్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా,సమగ్ర శిక్ష జిల్లా ఐఈ కోఆర్డినేటర్ లు కవిత,ఎండి.అజీమ్,మండల విద్యాధికారి రాజయ్య,గర్రెపల్లి ప్రధాన ఉపాధ్యాయురాలు కవిత,అన్ని మండలాల సమగ్ర శిక్ష ప్రత్యేక ఉపాధ్యాయులు,ఉపకరణాలు పొందిన విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# గుడిసె శీనుకు సంతాప సభ


- కార్మికులకు ఆదర్శం గుడిసె శ్రీను
- బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సిఐటియు కొండ ఉప్పలయ్య



**అక్షర వేదం/మరిపెడ 15 మర్చి 25:** గుడిసె శ్రీ శ్రీనివాస్ మరణం మండలంలోని కార్మికులకు యూనియన్ కు తీరని లోటు వారి ఆశయ సాధనను ముందుకు తీసుకెళ్తామని వారు కన్న కలలను కార్మిక వర్గంలోకి తీసుకెళ్లి వారిని ఆదర్శంగా తీసుకొని కార్మిక హక్కుల సాధన పోరాటాలను మరింత ముందుకు తీసుకెళ్తామని బిల్డింగ్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య అన్నారు. శనివారం మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ గ్రామ అధ్యక్షులు గుడిసె శ్రీనివాస్ యొక్క సంతాప సభకు ముఖ్య అతిథులుగా హాజరై వారు మాట్లాడుతూ గుడిసె శ్రీను కార్మిక వర్గ ఉద్యమంలో బిల్డింగ్ కార్మికులు ముందు నడపడంలో ముఖ్యపాత్ర పోషించాడు కులాల మతాల కతీతంగా కార్మికుల అందరిని ఐక్యత చేసి హక్కుల కోసం నడవాలని అందరికీ చెప్పుతూ అందరి మన్ననలు పొందినటువంటి కార్మిక వర్గ సంఘ నాయకుడు గుడిసె శ్రీనివాస్ అని వారన్నారు.బిల్డింగ్ వర్కర్లకు ఏ ఆపద వచ్చిన నేనుంటానంటూ ముందు నడిచిన మహా నాయకుడిని మమ్మారి గుండెపోటు తనకు యమపాశమై మా నాయకుడిని బలిగొనటం మాకు చాలా బాధాకరంగా ఉందని వారు బాధ పడ్డారు. గుడిసె శీను మాకు భౌతికంగా దూరమైన తన ఆశయాలు తన ఆశయ సాధన మమ్మల్ని ఎప్పటికప్పుడు ముందు నడిపిస్తుందని అన్నారు. గుడిసె శ్రీను కుటుంబానికి బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఎల్లవేళలా తోడు నీడలాగా ఉంటుందని ఉప్పలయ్య అన్నారు.ఈ కార్యక్రమంలో మరిపెడ మండల బిల్లింగ్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి యాదగిరి నాయకులు ముత్తయ్య, వెంకన్న, రమేష్,ఉపేందర్, శ్రీను, ఎల్లంపేట బిల్డింగ్ కార్మికులందరూ పాల్గొన్నారు.

# అంబేద్కర్ జన్మస్థలం 'మౌ' లో బొంకూరి కంకణ దీక్ష

- సామ్రాట్ అశోక చక్రవర్తి కట్టించిన గౌతమ బుద్ధుని అస్తికలు గల సాంచి స్తూపం వద్ద దీక్ష



**అక్షరవేదం /గోదావరిఖని: మార్చి 15:** ఉత్తర తెలంగాణ లోని అన్ని జిల్లాలలో మహాత్మ జ్యోతిరావు పూలే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, ఆలయ ఫౌండేషన్, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు బొంకూరి మధు మైసా రాజేష్ తెలిపారు. శనివారం అంబేద్కర్ జన్మస్థలమైన ఇండోర్ జిల్లా మౌ పట్టణం లోని అంబేద్కర్ ఇంటిలో అంబేద్కర్ అస్థికల వద్ద, కంకణ దీక్ష చేపట్టడం జరిగిందన్నారు. అదేవిధంగా రైసన్ జిల్లాలో సామ్రాట్ అశోక చక్రవర్తి గౌతమ బుద్ధుని, అస్థికల వద్ద నిర్మించిన సాంచి స్తూపం వద్ద దీక్ష చేయడం జరిగింది. పూలే అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమానికి, మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ సీనియర్ ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి నీ కలిసి ఆహ్వానించినట్లు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు, రాష్ట్ర ఉపాధ్యక్షులు, మైస రాజేష్, ఆలయ ఫౌండేషన్, సీఈవో,తీట్ల రమేష్ బాబు, డిప్యూటీ సీఈవో, మిట్టపల్లి రాజేంద్ర కుమార్ లు తెలిపారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అమలై 2024 నవంబర్ 26కు 75 సంవత్సరాలు గడుస్తున్న సందర్భంగా పెద్దపల్లి జిల్లా గోదావరిఖని పట్టణంలో నవంబర్ 26 2024న ప్రారంభమైన పూలే అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమాన్ని చేపట్టేందుకు తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల నుండి దళిత బహుజన సంఘాలు ఆసక్తి చూపుతున్నాయన్నారు. కలిసి వచ్చే దళిత బహుజన అనగారిన వర్గాల వర్గాలతో పూలే అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు.

# ఆస్తి పన్ను బకాయిదారులకు రెడ్ నోటీసులు




**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజిగిరి,మేడిపల్లి, బోడుప్పల్,మార్చి 15:** 2024-25 ఆర్థిక సంవత్సరము ఆస్తి పన్ను బకాయిలు సుమారు 15.46 కోట్ల రూపాయలు చెల్లింపు చేయవలసి ఉన్నది. చెల్లింపు సత్వరమే చెల్లింపునకు యజమానుదారులుకు రెడ్ నోటీసు జారీ చేయడం జరిగినది. నోటీసు అందిన మూడు (03) రోజులలో చెల్లింపు చేయవలనని లేని యెడల వారి యొక్క చరాస్తి మునిసిపల్ చట్టం -2019 అనుసరించి జప్తు చేయుట జరుగుతుంది అని కమిషనర్ హెచ్చరించారు. రెడ్ నోటీసు అందిన ఆస్తి పన్ను చెల్లింపు చేయని సందర్భంగా చెంగిచర్ల యందు ఒక యజమాని షెడ్డు ను సీజ్ చేయడం జరిగినది. కావున పన్ను బకాయి దారులు ఆస్తి పన్ను సకాలములో చెల్లించాలని,నగర అభివృద్ధికి సహకరించగలరని కమీషనర్ తెలిపారు.

# వాల్మీకులను ఎస్టీ జాబితాలో కలపొద్దు

- కలిపితే తిరుగుబాటు తప్పదు
- బిజెపి ఎంపీ డీకే అరుణ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నాం
- తెలంగాణ ఆదివాసి ఏరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు




**అక్షర వేదం,హైదరాబాద్:** వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో కల్పద్దని కలిపితే మాత్రం తిరుగుబాటు తప్పదని తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు హెచ్చరించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో వాల్మీకి బోయలు ఆర్థికంగా వెనుకబడి ఉన్నందున ఎస్టీ జాబితాలో కలపాలని పార్లమెంటులో బిజెపి ఎంపీ డీకే అరుణ మాట్లాడిన తీరును తీవ్రంగా ఖండిస్తునమన్నారు. ఈ మేరకు శనివారం బంజారాహిల్స్ లోని రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బిజెపి పార్టీ తన రాజకీయ అవసరాల కోసం గతంలో అదిలాబాద్ మాజీ ఎంపీ సోయం బాబూరావు ద్వారా గిరిజన తెగల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టారని విమర్శించారు. మళ్ళీ ఇప్పుడు గిరిజన తెగలకు బీసీ కులాల్లోని వాల్మీక బోయల మధ్య చిచ్చుపెట్టి రాజకీయంగా లబ్ధి పొందాలనే ఉద్దేశంతోనే వాల్మీకి బోయలను ఎస్టి జాబితాలో కలపాలని బిజెపి డిమాండ్ చేయడం దుర్మార్గమన్నారు. గిరిజన తెగల జాబితాలో కలపాలంటే ఆర్థిక వెనుకబాటు ఒక్కటే ప్రామాణికం కాదన్న విషయం ఎంపీ డీకే అరుణకు తెలియదా అని ప్రశ్నించారు. గిరిజన తెగల జాబితాలో ఒక కులాన్ని కలపాలంటే రాజ్యాంగబద్ధంగా నియమించిన అనేక కమిషన్లు కొన్ని లక్షణాలను ప్రామాణికంగా తీసుకోవాలని చెప్పారు. నాగరిక సమాజానికి దూరంగా ప్రత్యేకంగా జీవిస్తూ ప్రత్యేక భాష ప్రత్యేక సాంస్కృతిక సంప్రదాయాలు ఆర్థిక వెనుకబాటు కలిగి ఉండాలని సూచించారు. ఇవేవీ వాల్మీకి బోయలకు లేవన్నారు. ఇప్పటికే గిరిజన తెగల్లో ఆర్థిక అసమానతలు పెరిగి ఘర్షణ వాతావరణం ఏర్పడుతున్న నేపథ్యంలో వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో కలపాలనే బిజెపి కుట్రలను తిప్పి కొట్టాలని కోరారు. దేశంలో పెరిగిన గిరిజన జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు పెంచకుండానే 2023లో దేశవ్యాప్తంగా 15 కులాలను ఎస్టీ జాబితాలో కలిపి గిరిజనులకు తీవ్ర అన్యాయం చేశారని మండిపడ్డారు. ఈ విషయంపై రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన తెగల ప్రజలు సంఘాలు మేధావులు విద్యార్థులు ఉద్యోగులు తీవ్రంగా వ్యతిరేకిస్తూ బిజెపి పార్టీ ప్రజా ప్రతినిధులను నిలదీయాలని పిలుపునిచ్చారు.సాబన్న, మొగిలయ్య, సుధాకర్, రామకృష్ణ, వసంత్ పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి టిజిపిప పరామర్శ



**అక్షర వేదం/మంథని:** మంథని మండలం అడవిసోమన్ పల్లి గ్రామానికి చెందిన విద్యార్థి కడారి సాయి చరణ్ మంథని బాలుర గురుకుల పాఠశాల లో 8వ తరగతి చదువుతున్నాడు. సాయిచరణ్ తండ్రి ఈ నెల 6న అనారోగ్యంతో చనిపోయాడు. విషయం తెలుసుకున్న టీజీపీఏ తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు,రాష్ట్ర నిజనిర్ధారణ కమిటీ కన్వీనర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి, మంథని పేరెంట్స్ కమిటీ చైర్మన్ దార మధు, సహాయ కార్యదర్శి కలువల రమేష్ శనివారం బాధిత కుటుంబాన్ని కలిసి పరామర్శించారు. ఆనంతరం ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అలాగే శుక్రవారం రోజున మంథని గురుకుల ప్రిన్స్ పాల్ ఉపాధ్యాయులు,8వ తరగతి ఏ,బి సెక్షన్ ల విద్యార్థులుబాదిత కుటుంబాన్ని పరామర్శించి క్వింటాలు బియ్యం,నిత్యావసర సరుకులు అందజేశారు.

# అన్నదాతల సంక్షేమమే ప్రజా పాలన ధ్యేయం : మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ జె టోనీ



**అక్షర వేదం/తంగళ్ళపల్లి:** జిల్లెళ్ళ గ్రామ చెరువులోకి వచ్చే సాగునీటి కాలువను,దాచరం మీదుగా చినలింగాపూర్ పరిసర గ్రామాలకు వచ్చే కాలువలను రైతులతో కలిసి సందర్శించిన కాంగ్రెస్ నాయకులు ఎల్ఎం 4, ఎల్ 5 కాలువల ద్వారా పలు గ్రామాలకు సాగు అందివ్వడానికి కృషి చేసిన కేకే, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,కవ్వంపల్లి సత్యనారాయణ కు కృతజ్ఞతలు తెలిపిన రైతులు,నాయకులు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...11/6 ఎల్ఎం కాలువ శాశ్వత పరిష్కారం ద్వారా లక్ష్మీపురం గ్రామం వరకు నిర్మాణం పూర్తిచేసి అన్నదాతలకు అండగా ఉండేందుకు ప్రభుత్వ పెద్దలు కృషి చేస్తున్నారు.కాలువ నిర్మాణం కోసం ల్యాండ్ అక్విజేషన్ లో భూమి కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం అందించే దిశగా కేకే మహేందర్ రెడ్డి కృషి చేస్తున్నారు. తమ గ్రామాలకు సాగు నీరు రావాలని రాత్రింబవళ్ళు కష్టపడి కేసుల పాలైన వివిధ గ్రామాల రైతులకు అండగా ఉంటాంప్రజా పాలనలో అన్నదాతలు బాధపడితే చూస్తూ ఊరుకోం వారికి అన్ని విధాల అండగా ఉండి ఆదుకుంటాం అన్నారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల వ్యవసాయ కమిటీ అధ్యక్షులు,డైరెక్టర్లు, మండల కాంగ్రెస్ నాయకులు,జిల్లా కాంగ్రెస్ నాయకుల తో పాటు జిల్లెళ్ల, చినలింగాపూర్,రామచంద్రపురం రైతులు పాల్గొన్నారు.

# యాదవ సంఘ బలోపేతమే లక్ష్యం: యాదవ సంఘం అడహాక్ కమిటీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గన వేని మల్లేష్ యాదవ్



**అక్షర వేదం/కోరుట్ల మార్చి 15:** జగిత్యాల జిల్లాలో యాదవులం దరిని ఏకం చేసి జిల్లా యాదవ సం ఘాన్ని బలోపేతం చేయడమే ల క్ష్యంగా ముందుకు సాగుదామని యాదవ సంఘం అడహాక్ కమిటీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గనవే ని మల్లేష్ యాదవ్, జిల్లా సలహా దారుడు తొట్ల చిన్నయ్య యాదవ్ అన్నారు.ఆరపేట గ్రామంలో గ్రామ యాదవ సంఘ సమావేశాన్ని నిర్వ హించి యాదవులకు న్యాయంగా దక్కాల్సిన హక్కుల సాధన సభ్య త్వాలతో సంఘ బలోపేతం సమ స్యల పరిష్కారం తదితర విషయా లు చర్చించి పలు నిర్ణయాలు తీసు కున్నారు.అనంతరం ఆరపేట యా దవ సంఘ సభ్యులు మొత్తం 19 మంది సభ్యత్వం తీసుకోగ వారికి సభ్యత్వ రసీదులను అందించిన జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్, తొట్ల చిన్నయ్య యాదవ్ఈ కార్యక్రమం లోఆరపేట యాదవ సంఘ సభ్య లుసింగినవేణి రాజ య్య యాదవ్, పంతంగి రాజేందర్ యాదవ్,ఆసరి గంగ మల్లయ్య యాదవ్,గంగ మల్లేష్ యాద వ్,జాల చిన్న గంగారాం యాదవ్, గణేష్ యాదవ్, రాణి యాదవ్, లతికా యాద వ్ తదితరులు పాల్గొ న్నారు.

# ఖని కళాకారుడికి దక్కిన అరుదైన గౌరవం.!

- కళారత్న అవార్డు అందుకున్న లింగంపల్లి రాజేష్



**అక్షరవేదం/గోదావరిఖని: మార్చి 15:** తార ఆర్ట్స్ అకాడమీ ఉగాది పురస్కార్ అవార్డులలో భాగంగా శుక్రవారం హైదరాబాద్ లో జరిగిన వేడుకలలో పారిశ్రామిక ప్రాంత గోదావరిఖనికి చెందిన ఫిలిం డైరెక్టర సామాజిక కార్యకర్త, లింగంపల్లి రాజేష్ కు దక్కిన అరుదైన గౌరవం దక్కింది. తారా ఆర్ట్స్ అకాడమీ సంకె రాజేష్, ఇంటర్నేషనల్ ఆర్టిస్ట్ ఫౌండర్ తారా ఆర్ట్స్ అకాడమీ హీరో సుమన్ తల్వార్, ఆలయ ఫౌండేషన్ నరహరి, రిటైర్డ్ ఐపిఎస్ ఆఫీసర్లు సినిమా సింగర్ ప్రభాకర్, ప్రణయ్ చేతుల మీదగా లింగంపల్లి రాజేష్ కు కళా రత్న అవార్డు ఉగాది పురస్కార్ 2025 అందజేశారు. సందేశాత్మక, సామాజిక చిత్రాల నిర్మాణ డైరెక్టర్ రాజేష్ కు అవార్డు రావడం పట్ల పారిశ్రామిక ప్రాంత కళాకారులు, పలువురు అభినందించారు.

# ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం




**అక్షర వేదం/పెద్దపల్లి: మార్చి 15:** పెద్దపల్లి జిల్లాలోని డిగ్రీ ఉత్తీర్ణులై వెనుకబడిన తరగతుల అభ్యర్థులకు హైదరాబాద్ స్కూల్ ఆఫ్ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ హైదరాబాద్ ద్వారాబ్యాంకింగ్, ఫైనాన్స్ లో ఉచిత శిక్షణ అందించనున్నట్లు వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి జే.రంగారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన నిరుద్యోగ అభ్యర్థులు మార్చ్ 15వ తేదీ నుంచి ఏప్రిల్ 8వరకు వెబ్ సైట్ www.tgbcstudycircle.cgg.gov.inలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఈ శిక్షణకు BC- A,B,D కేటగిరికి చెందిన డిగ్రీ పూర్తి చేసి 26 సంవత్సరాల వయస్సు ఉన్న అభ్యర్థులు అర్హులని అభ్యర్థుల తల్లిదండ్రుల ఆదాయం గ్రామీణ ప్రాంతంలో 1.50 లక్షలు, పట్టణ ప్రాంతంలో 2.00 లక్షల లోపు ఉండాలన్నారు.ఆన్లైన్ స్క్రీనింగ్ టెస్ట్ ను తేదీ 12-04-2025 న కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తామనిచెప్పారు. ఆన్లైన్ స్క్రీనింగ్ టెస్ట్ లో వచ్చిన మార్కుల ఆధారంగా 30 మందిని అభ్యర్థులను ఎంపిక చేస్తామని సూచించారు. శిక్షణ అనంతరం ప్రైవేట్ బ్యాంకుల్లో ఉపాధి కల్పించనున్నట్లు తెలిపారు.మరిన్ని వివరాలకు 0878-2268686 నంబర్ నుసంప్రదించాలని వారు తెలిపారు..

# అంగన్ వాడిలా ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



**అక్షర వేదం/పెద్దపల్లి: మార్చి 15:** అంగన్ వాడి టీచర్లకు, హెల్పర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీ మేరకు అంగన్వాడి టీచర్లకు 18 వేల రూపాయలు వేతనం ఈ బడ్జెట్ లోనే ప్రకటించాలని మే నెల అంతా సెలవులు ప్రకటించాలని, ఐసిడిఎస్ ని నిర్వీర్యం చేసే పిఎం శ్రీ ఉపసంహరించాలని, రిటైర్మెంట్స్ బెనిఫిట్స్ జీవో వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఈ నెల17 పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జరిగే ధర్నా కార్యక్రమాలలో అంగన్వాడీలు అధిక సంఖ్యలో పాల్గొనాలని తెలంగాణ అంగన్ వాడి హెల్పర్స్ యూనియన్సిఐటియు జిల్లా అధ్యక్షురాలు వనజారాణి, ప్రధాన కార్యదర్శి జ్యోతి,సిఐటియు జిల్లా నాయకులు గణేష్,జి.రవి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సిడీపీఓ ఆఫీసులో లెటర్ ఇవ్వడం జరిగింది.

# మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పై కేసు నమోదు



**అక్షర వేదం /బెల్లంపల్లి:** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పై కేసు నమోదు చూసినట్టు బెల్లంపల్లి రూరల్ సిఐ అఫ్జలుద్దీన్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ...బెల్లంపల్లి పట్టణంలో శుక్రవారం సాయంత్రం మున్సిపల్ ఆఫీస్ చౌరస్తా వద్ద బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి ని అసెంబ్లీ నుండి సస్పెండ్ చేసినందుకు గాను నిరసనగా బెల్లంపల్లి పట్టణ బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం చేసిన విషయంలో శనివారం కాంగ్రెస్ పార్టీ బెల్లంపల్లి పట్టణ అధ్యక్షుడు ముచర్ల మల్లయ్య పిర్యాదు మేరకు మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, బిఆర్ఎస్ నాయకులు సబ్బని అరుణ్, ఎండి అలీ, తాళ్లపెల్లి మల్లయ్య, కాంపెల్లి రాజం, మద్దెల గోపి, గోగర్ల సత్యనారాయణ, ధర్మేందర్, రంగ రమేష్, శ్రావణ్ తదితరుల పై 2 టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

# ఘనంగా ఆర్.కె.ఎస్.సి నాలుగవ వార్షిక జనరల్ బాడీ మీటింగ్

**● రాచకొండ పోలీస్ కమిషనరేట్ మరియు రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ భాగస్వామ్యం మరింత బలోపేతం చేస్తాం: రాచకొండ సీపీ సుధీర్ బాబు.**

**అక్షర వేదం/ మేడ్చల్ మల్కాజ్గిరి, నేరేడ్మెట్, మార్చి 15:** రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ నాలుగవ వార్షిక జనరల్ బాడీ మీటింగ్ నేరేడ్మెట్లోని రాచకొండ కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ఆర్.కె.ఎస్.సి సభ్య కంపెనీల ప్రతినిధులు మరియు పలువురు డీసీపీలు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ చైర్మన్, కమిషనర్ సుధీర్ బాబు మాట్లాడుతూ కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని, నేర నియంత్రణ కోసం, మహిళల భద్రత కోసం రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ భాగస్వామ్యంతో ఎన్నో విభిన్న అంశాల మీద అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సంవత్సరం రోడ్డు భద్రత పట్ల ప్రజలలో అవగాహన కల్పించేందుకు భారీ ఎత్తున ప్రచార కార్యక్రమాలు నిర్వహించినట్లు, పలు కళాశాలల్లో నిర్వహించిన ప్రత్యేక సెషన్లకు విద్యార్థుల నుండి విశేష స్పందన వచ్చినట్లు పేర్కొన్నారు. ఉమెన్ ఫోరమ్, రోడ్ సేఫ్టీ ఫోరమ్, సైబర్ సెక్యూరిటీ ఫోరమ్ వంటి విభిన్న ఫోరమ్ ల ద్వారా రాచకొండ పోలీసులకు పలు విధాలుగా సహాయకారిగా ఉంటూ సమాజంలో నేర నియంత్రణలో తమ వంతు పాత్ర నిర్వహిస్తున్నందుకు




ఆర్.కె.ఎస్.సి ని కమిషనర్ ప్రత్యేకంగా ప్రశంసించారు. యువతను మరియు విద్యార్థులను ఆర్.కె.ఎస్.సి లో భాగస్వామ్యం చేయాలని, వారికి క్రీడలు మరియు ప్రతిభ ప్రదర్శన వంటి పోటీల నిర్వహణ ద్వారా వారిలో మరింతగా నూతన ఉత్తేజాన్ని నింపవచ్చని, సమాజం పట్ల వారి బాధ్యతను మరింతగా గుర్తు చేయవచ్చని తెలిపారు. **ఉమెన్ ఫోరం ఆధ్వర్యంలో ప్రత్యేక జాబ్ మేళా** మహిళా భద్రతతో పాటు వారి సంక్షేమానికి కూడా అధిక ప్రాధాన్యమిస్తున్నామని, మహిళల కోసం ఉమెన్ ఫోరం ఆధ్వర్యంలో ప్రత్యేక జాబ్ మేళాను రేపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 1500 ఉద్యోగ ఖాళీలకు గాను దాదాపు 1800 మంది ఆశావహులు రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లుగా, ఉద్యోగమేళాకు విశేష స్పందన వస్తున్నట్లుగా కమిషనర్ ప్రత్యేకంగా పేర్కొన్నారు. ఆర్.కె.ఎస్.సి సభ్య కంపెనీలకు సమాజం పట్ల ప్యాషన్ ఉండాలని, సంస్థలో మరిన్ని కంపెనీలు భాగస్వామ్యం తీసుకోవాలని, సభ్యులందరూ మరింత ఉత్సాహంగా రాచకొండ




కమిషనరేట్ తో కలిసి పని చేయాలని, నేర నియంత్రణకు అవసరమైన తమ వంతు సూచనలను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి డీసీపీ పివి పద్మజ ఐపిఎస్, డీసీపీ యాదాద్రి అక్షాంశ్ యాదవ్ ఐపీఎస్, డిసిపి క్రైమ్ అరవింద్ బాబు, డిసిపి అడ్మిన్ ఇందిర, డీసీపీ ట్రాఫిక్ శ్రీనివాసులు, డిసిపి ఉమెన్ సేఫ్టీ ఉషా విశ్వనాథ్, అదనపు డీసీపీ అడ్మిన్ శివకుమార్, ఆర్.కె.ఎస్.సి వైస్ చైర్మన్ పి సుధాకర్, ఫోరమ్ వైజ్ జాయింట్ సెక్రటరీలు: సేఫ్టీ సెక్యూరిటి ఫోరమ్:, వాసుదేవ్ రావు - గ్రూప్ డైరెక్టర్ , ఉమెన్స్ ఫోరం: డాక్టర్ రాధికానాథ్, సాయి సెక్యూరిటీ డైరెక్టర్, సైబర్ సెక్యూరిటీ ఫోరమ్: శివ కరాడి, సీనియర్ కన్సల్టెంట్ ఇన్ఫోసిస్, ట్రాఫిక్ ఫోరమ్: శ్రీనివాస్: శ్రీనివాస టూర్స్ ట్రావెల్స్ వ్యవస్థాపక డైరెక్టర్, సోషల్ ఔట్రీచ్ ఫోరమ్:వంశీ ప్రోగ్రామ్ మేనేజర్ ఇన్ఫోసిస్, ఆర్.కె.ఎస్.సి చీఫ్ కోఆర్డినేటర్ సావిత్రి ఇతర అధికారులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పెన్నులు ప్యాడ్లు పంపిణీ



**అక్షర వేదం/కోరుట్ల మార్చి15:** మెట్ పల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యం లో మెట్ పల్లి జెడ్ పి హెచ్ ఎస్ బాయ్స్ ప్రాథమిక పాఠశాల 55 మంది పదవ తరగతి విద్యార్థులకు పెన్నులు పరీక్ష ప్యాడ్లుపంపిణీ చేశారు.లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఇల్లెందుల శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ సంవత్సరం గర్ల్స్ హైస్కూల్లో ప్యాడ్లుపెన్నులు మూడు రోజుల క్రితం పంపిణీ చేయడం జరిగిందని శనివారం ఇక్కడ చేయడం జరిగిం దని ప్రతి సంవత్సరం విద్యార్థులకు పెన్నులు పరీక్ష ప్యాడ్లు లయన్స్ క్ల బ్ ద్వారా పంపిణీ జరుగుతుందని ఇవే కాకుండా లయన్స్ క్లబ్ ఎండా కాలం వానకాలం చలికాలంలో చె ద్దర్లు పంపిణీ అంబ్రెల్లా పంపిణీ కా ర్యక్రమం కంటి శిబిరాలు గుండె సం బంధించిన చికిత్స శిబిరాలు ఏర్పా టు చేయడం జరుగుతుందని అలా గే పేదల సేవల్లో లయన్స్ క్లబ్ ముం దుంటుందని అన్నారు.ఈ కార్యక్ర మంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఇల్లెందుల శ్రీనివాస్, సెక్రెటరీ గుండా రాకేష్ ,క్యాషియర్ నాంపల్లి వేణు, గోపాల్, చర్లపల్లి అరుణ్ దీప్ గౌడ్, మర్రి భాస్కర్ ,మహాజన శివకుమా ర్, కటకం రాకేష్, ఇల్లెందుల వెంక టేశ్వర్లు ,వేల్మల శ్రీనివాసరావు, చ్ఎం కె నారాయణ , ఉపాధ్యాయ బృందం విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు

## ఎఫ్ సీ ఏ ఆధ్వర్యంలో హెూలీ వేడుకలు



**అక్షర వేదం/కోరుట్ల మార్చి 15:** ఫ్రెండ్స్ కల్చర్ అసోసియేషన్ ఆ ధ్వర్యంలో హెూలీ వేడుకలు ఘ నంగా జరిగాయి. హెూలీ పర్వదినం సందర్భంగా పట్టణంలోని పలువు రు ప్రముఖులను కలుస్తూ హెూలీ శు భాకాంక్షలు తెలిపారు. ఈ హెూలీ వేడుకల్లో హిందూ ముస్లింల మధ్య స్నేహభావాన్ని పెంచేందుకు. ము స్లిం సోదరులతో కలిసి హెూలీ ఆడా రు.ఒకరికొకరు రంగులు చల్లుకుం టూ శుభాకాంక్షలు తెలుపుకున్నా రు. ఈ కార్యక్రమంలో మెట్పల్లి ప్రె స్ క్లబ్ ప్రింట్ మీడియా అధ్యక్షుడు ఆగ సురేష్, ప్రధాన కార్యదర్శి బూ రం సంజీవ్, ఉపాధ్యక్షుడు మహ్మ ద్ అజీమ్,సంయుక్త కార్యదర్శి జం గం విజయ్,కాంగ్రెస్ పార్టీ మాజీ ప ట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఖుతు బొద్దిన్ పాషా, సాదుల్ల (గుల్లు), సి నీ నటుడు గోదుర్ మురళీ, గోదుర్ గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎడ పెల్లి వెంకట స్వామి, ఫ్రెండ్స్ కల్చర్ అసోసియేషన్ అధ్యక్షుడు బిట్లుగు కార్తిక్, సభ్యులు కమటం భరత్, అ ల్లకట్టు సత్యనారయణ,చిట్యాల అ రుణ్, కోట రాజేందర్, సోగాల అం జి,ఎనుగందుల ఉదయ్,లక్ష్మి న ర్సయ్య తదితరులు పాల్గొన్నారు

## పరకాల నియోజకవర్గంలో ఏప్రిల్ 4న భారీ జాబ్ మేళా..



**అక్షర వేదం/ హన్మకొండ :** పరకాల నియోజకవర్గ యువత, మహిళలకు స్వయం ఉపాధి, ఉద్యోగ అవకాశాలు అందుబాటులోకి రానున్నాయి. ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు ఏప్రిల్ 4న భారీ స్థాయిలో జాబ్ మేళా నిర్వహించనున్నారు. ఇందులో 50కి పైగా కంపెనీలు పాల్గొననున్నాయని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి తెలిపారు. వరంగల్ జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో పరకాల నియోజకవర్గ అభివృద్ధి, ఉపాధి అవకాశాలపై అధికారులతో ఆయన చర్చించారు.వరంగల్ జిల్లా కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, సంబంధిత శాఖల అధికారులు పాల్గొని సమీక్ష నిర్వహించారు. కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్, పాల డెయిరీలు, ట్రైనింగ్ సెంటర్లు ఏర్పాటు, యువతకు ఉపాధి కల్పించే అవకాశాలపై చర్చించారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను మహిళలకు కుట్టు శిక్షణ, ట్రైనింగ్ సెంటర్ల ఏర్పాటుపై వివరించారు. గ్రామీణ అభివృద్ధి అధికారి కౌసల్య దేవి టెక్స్టైల్ పార్క్, పాల డెయిరీల ప్రణాళికలను ఎమ్మెల్యేకు తెలియజేశారు.

## ముగ్గురు గంజాయి విక్రేతల అరెస్ట్




**అక్షర వేదం/కోరుట్ల మార్చి 15:** మెట్ పల్లి పట్టణం లోని శాంతి నగర్ లో శనివారం ఒక ఇంటిలో కొంతమంది వ్యక్తులు గంజాయి త్రా గుతున్నారని శాంతినగర్ కాలనీ వాసులు చూసి మెట్ పల్లి పోలీ సులకు సమాచారం ఇవ్వగా మెట్ పల్లి సిఐ నిరంజన్ రెడ్డి ,ఎస్సై కిర ణ్ మరియు సిబ్బందితో శాంతిన గర్ కు వెళ్లగా ఒక ఇంటిలో నలుగురు వ్యక్తులను పట్టుకొని వా రిని విచారించగా వారు బీహార్ రా ష్ట్రానికి చెందిన రూపేష్ కుమార్, సునీల్ కుమార్, సంతోష్ కుమార్, చోటు కుమార్, అని తెలిపారు.వా రు గత కొన్ని నెలల క్రితం మెట్ ప ల్లి కి హామాలి పని చేయుట కొరకు శాంతినగర్ లో ఒక ఇల్లును అద్దెకు తీసుకుని ఉన్నారు.ఎక్కువడబ్బు లు సంపాదించాలని ఉద్దేశంతో బీ హార్ రాష్ట్రం నుండి గంజాయిని తీ సుకొని ఇక్కడికి వచ్చి వారు గంజా యి త్రాగుచు మెట్ పల్లి మరియు మల్లాపూర్ పరిసర ప్రాంతాలలో చిన్న చిన్న ప్యాకెట్లుగా తయారు చేసి 500 రూపాయలకు ఒక ప్యా కెట్ చొప్పున అమ్ముచున్నారని వా రు తిరగడానికి వారి యజమాని అ యిన పసుపు మరియు మక్కల వ్యాపారి యొక్క అశోక్ లీలాండ్ వెహికల్ లో మెట్ పల్లి ,మల్లాపూర్ ఏరియాలో తిరుగుతూ మధ్యా హ్నం వారు అద్దెకు ఉన్న ఇంటికి వ చ్చి గంజాయి తాగగా అట్టివాసన చుట్టుపక్కల వారు చూసి పోలీసు లకు సమాచారం ఇవ్వగా పోలీసు లు వారిని పట్టుకొన్నారు మరియు బీహార్ నుండి తీసుకొని వచ్చిన గం జాయిని మరియు వారి వద్ద ఉన్న నాలుగు సెల్ ఫోన్ లను అశోక్ లే లాండ్ బండినిస్వాధీనపరచుకు న్నారు అని వారు తెలుపగా నేను పంచనామా రాసి అట్టి గంజాయిని తూకం వేయగా అందాల 450 గ్రా ములు కలదు మరియు అట్టి గం జాయిని స్వాధీన పరచుకొని సె ల్ఫోన్లను మోటార్ వెహికల్ ను తీ సుకొని నేరస్తులతో సహా పోలీస్ స్టేషన్ కు వచ్చి వారిపై కేసు నమో దు చేసి వారిని రిమాండ్ నిమిత్త ము కోర్టుకు పంపించబడును మ రియు గంజాయి సమాచారం ఇ చ్చిన యువకులకు మెట్ పల్లి పో లీసు తరపున కృతజ్ఞతలు తెలి యజేయుశారు మరియు ఇక నుం డి మెట్ పల్లి మరియు చుట్టుప క్కల ప్రాంతాల లో ఎవరైనా వ్య క్తులు గంజాయి అమ్మినట్లయితే పోలీసు వారికి సమాచారం ఇవ్వా లని కోరడం జరిగింది సమాచారం ఇచ్చిన వారిని గోప్యతగా ఉంచు తామని సిఐ నిరంజన్ రెడ్డి తెలిపారు.


## ఉద్యోగులకిచ్చిన హామీలను అమలు చేయాలి: టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్య క్షుడు చావ రవి




**అక్షర వేదం/కోరుట్ల మార్చి 15:** అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాం గ్రెస్ పార్టీ ఉద్యోగులకు ఇచ్చిన హా మీలను అమలు చేసి విశ్వసనీయ తను నిరూపించుకోవాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి డిమాండ్ చేశారు.శనివారం మధ్యాహ్నం తిరుకోవెల శ్యాంసుం దర్ అధ్యక్షతన జరిగిన టిఎస్ యుటిఎఫ్ జగిత్యాల జిల్లా కమిటీ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి, ప్రధాన కార్యదర్శి ఎ వెం కట్ ముఖ్య అతిథులుగా హాజర య్యారు.ఈ సమావేశంలో చావ రవి మాట్లాడుతూ గత రెండున్నర సంవత్సరాలుగా ట్రెజరీల్లో ఆమో దం పొంది ఇ కుబేర్ లో పెండింగ్ లో ఉన్న అన్ని బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చే శారు.సెలవు జీతాలు, సప్లిమెంటరీ వేతనాలు, మెడికల్ బిల్లులు, జిపి ఎఫ్, పెన్షన్, టిఎస్ జిఎల్ఐ తదిత ర బిల్లులు విడుదల కాకపోవడం తో ఉద్యోగులు గత సంవత్సరం మార్చి నుండి రిటైరైన ఉద్యోగులకు గ్రాట్యుటీ కమ్యుటేషన్ మొత్తాలను చెల్లించకపోవడం వల్ల పెన్షనర్లు తీ వ్రఇబ్బందులు పడుతున్నారని రవి ఆవేదన వ్యక్తంచేశారు.బకాయి ప డిన నాలుగు వాయిదాల డిఎలు వెంటనే ప్రకటించాలని పీఆర్సీ నివే దికను వెంటనే తెప్పించి ఉద్యోగ సంఘాలతో చర్చించి అమలు చే యాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ వెంకట్ మాట్లా డుతూ జిఒ 317 బాధితులకు న్యా యం చేస్తామని చెప్పిన కాంగ్రెస్ పా ర్టీ అధికారంలోకి వచ్చాక పాత వి ధానాన్ని కొనసాగించడం విచార కరమన్నారు.జిఒ 317 ను సవ రించి బాధితులందరికీ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సిపి ఎస్ రద్దు చేయాలని 2003 డిఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అ మలు చేయాలని రాష్ట్రంలో అన్ని జిల్లాలకు డిఈఒ అన్ని మండలా లకు ఎంఈఒ పోస్టులనుమంజూరు చేసి రెగ్యులర్ నియామకాలు చేప ట్టాలని వెంకట్ డిమాండ్ చేశారు. ఈ నెలాఖరులోగా సమస్యలు పరి ష్కరించకపోతే ఏప్రిల్ లో తెలంగా ణ ఉద్యోగుల జెఏసి ఆధ్వర్యంలో దశలవారీ ఉద్యమ కార్యాచరణ ను నిర్వహిస్తామని అన్నారు. ఇటీవల టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబటి భుమే శ్వర్ పై మీడియాలో వచ్చిన అస త్య వార్తను జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది.తప్పుడు ఆరోపణ లతో వేదింపులకు గురిచేసిన వ్య క్తులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసిందిఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి గోల్కొండ శ్రీధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి అంబటి భూమేశ్వర్,ఉపాధ్యక్షులు డాక్టర్ టి శ్రీనివాస్,అయిటి సుశీల, కోశా ధికారి ఒజ్జా శ్రీనివాస్, కార్యదర్శు లు తులసి ఆగమయ్య, పివి ప్రసా ద్, గడ్డల శ్రీధర్, గుర్రం శ్రీనివాస్ గౌడ్ , కొండపాక స్వర్ణలత, ఎనుగం దుల గోపి, జిల్లా ఆడిట్ కమిటీ క న్వీనర్ దాసరి జయంత్ తదిత రులు పాల్గొన్నారు.

## నేడు జరిగే సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయండి

**- సమయం: మధ్యాహ్నం 12:00గంటలకు**
**- స్థలం: స్టేషన్ ఘనపూర్, పాలకుర్తి రోడ్, శివునిపల్లి**



**అక్షర వేదం/హనుమకొండ, మార్చి 15:** వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు, రైతులు, యువకులు, నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో హాజరై బహిరంగ సభను జయప్రదం చేయగలరని మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. నేడు(ఆదివారం) రోజున మధ్యాహ్నం 12:00 గంటలకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి మంజూరు అయిన రూ. 800కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్స వాలు చేసి అనంతరం బహిరంగ సభలో పాల్గొంటారని పేర్కొన్నారు.

## నేడు జరిగే సీఎం బహిరంగ సభకు భారీగా తరలి రండి

**- వేలేరు మాజీ ఉప సర్పంచ్ సద్దాం హుస్సేన్**



**అక్షర వేదం/హనుమకొండ, మార్చి 15:** స్టే?ఘనపూర్ లో రూ. 800 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు కడియం శ్రీహరి నేతృత్వంలో శంకుస్థాపన చేయనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు(ఆదివారం) 16 వ తేదీన విచ్చేయుచున్నారు. కావున మన స్టే?ఘనపూర్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుండి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్ని శాఖల నాయకులు మహిళలు అనుబంధ సంఘాల అధ్యక్షులు పాల్గొని సభని విజయవంతం చేయాలని సద్దాం హుస్సేన్ కోరారు.ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గంగుల రణధీర్ రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు జెట్టి అరవింద్, స్టే?ఘనపూర్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అక్కల ప్రశాంత్, కూరపాటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పబ్లిక్ పరీక్ష సెంటర్ల రూములను తనిఖీ


**- జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి.**



**అక్షర వేదం/కురవి మార్చి 15:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కురవిలో 10 వ తరగతి విద్యార్థులకు శనివారం రోజున జరుగుతున్న సోషల్ ప్రీ ఫైనల్ పరీక్షను జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి తనిఖీ చేశారు.అలాగే కురవి ఉన్నత పాఠశాలలో మార్చి 21వ తేదీ నుండి జరగబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షల సెంటర్లోని రూములను , తనిఖీ చేశారు, ప్రతి రూములో విద్యుత్ సౌకర్యము లైట్లు ఫ్యాన్లు ఫర్నిచర్, టాయిలెట్లు తగిన విధంగా ఉండాలని ప్రధానోపాధ్యాయులు వహీద్ ను ఆదేశించారు. ఎ ఎం వో చంద్రశేఖర్, జిల్లా సైన్స్ అధికారి అప్పారావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## టేక్మాల్ తై బజార్ వేలం పాట

**అక్షర వేదం/టేక్మాల్, మార్చి 15:** టేక్మాల్ గ్రామపంచాయతీ పరిధిలోని తై బజార్ వేలంపాట ఈనెల 18వ తారీఖున నిర్వహించనున్నట్లు టేక్మాల్ పంచాయతీ కార్యదర్శి రాకేష్ కుమార్ తెలిపారు. టేక్మాల్ పట్టణ కేంద్రంలోని రోజువారి. వారాంతపు. పశువుల సంతకు సంబంధించి ఈనెల 18వ తారీఖున టేక్మాల్ మండల కేంద్రంలోని గాంధీభవన్ లో ఈ వేలం పాట నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ వేలం పాటకు సంబంధించిన సమాచారాన్ని మండల ఎంపీడీవో కార్యాలయానికి వేలంపాటకు సంబంధించిన నోటీసులు అతికించారు. ఈ కార్యక్రమానికి ఆసక్తికర గుత్తేదారులు. గ్రామ ప్రజలు హాజరుకావాలని కోరారు.





## జడ్.పి.హెచ్.ఎస్ రెడ్లవాడలో విద్యార్థినిలకు కళ్ళజోళ్ళు పంపిణీ

**అక్షర వేదం/నెక్కొండ మార్చి 15:** వరంగల్ జిల్లానికొండ మండల పరిధిలోని జడ్పిహెచ్ఎస్ రెడ్లవాడ లో విద్యార్థులకు ఆర్బిఎస్కే మొబైల్ హెల్త్ కళ్ళజోళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యాధికారులు బి సునీత, బి శ్రీలత, మరియు మొబైల్ హెల్త్ టీము మెడికల్ ఆఫీసర్ స్వర్ణలత,భవిత, ఫార్మసిస్ట్ స్మిత,ఏఎన్ ఎం,జులేఖ మరియు పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు జయశ్రీ, సునీల్ కుమార్, సురేష్ బి,సురేష్ బి సుదర్శన్,బి హరిత,ఏ రమాదేవి, కే శ్రీధర్,హరిత,రమాదేవి, ఏ, ధన్నసింగ్, వీ,రమాదేవి, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షునికి పుట్టినరోజు శుభాకాంక్షలు

### - కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు గంద్రకోటి అనిల్



**అక్షర వేదం/నెక్కొండ మార్చి 15:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోకు కు పుట్టినరోజు సందర్భంగా విషెస్ తెలిపిన పత్తిపాక కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉసిల్ల పాటి రాజు,పత్తిపాక కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు గంద్రకోటి అనిల్ కుమార్ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బానోతు గోపి,ఏడవ వార్డు బొల్లె బోయిన సురేష్,నాలుగో వార్డ్ లావుడియా రమేష్,పార్టీ నాయకులు యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## జనహృదయనేతకు జన్మదిన శుభాకాంక్షలు

### కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు జెట్ట మహేందర్



**అక్షర వేదం/షాద్ నగర్, మార్చ్15:** రంగారెడ్డి జిల్లా,షాద్ నగర్ స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట తప్పని నైజం మడమ తిప్పని వ్యక్తిత్వం నమ్మిన సిద్ధాంతం కోసం ఎంతవరకైనా పోరాడే తెగువ ఉన్న నాయకత్వం కష్టకాలంలో పార్టీకి మరియు కార్యకర్తలకి భరోసా ఇచ్చిన నాయకులు యువ నాయకులకు ఆదర్శం షాద్ నగర్ నియోజకవర్గ అభివృద్ధికై అహర్నిశలు కృషి చేస్తున్న గౌరవ శాసనసభ్యులు శ్రీ వీర్లపల్లి శంకర్ అన్నకి జన్మదిన శుభాకాంక్షలు మీరు ఇలాంటి పుట్టినరో జులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ నేను మీ వీరాభి మాని షాద్ నగర్ కాంగ్రెస్ యువ నాయకుని జెట్ట మహేందర్ తెలిపారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శనం చేసుకున్న జాయింట్ కలెక్టర్ వీర బ్రహ్మచారి



**అక్షర వేదం/నరసింహుల పేట మార్చి 15:** నర్సింహుల పేటలోని శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న జాయింట్ కలెక్టర్ వీరబ్రహ్మచారి ఆయనతో పాటు తహశీల్దార్ నాగరాజు ఉన్నారు.రెవిన్యూ కార్యాలయాన్ని పరిశీలించి రికార్డులు భద్రపరచిన గదులను తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కిన్నెర యాకయ్య,డిప్యూటీ తహశీల్దార్ జరుపుల సుధాకర్,రెవిన్యూ ఇన్స్పెక్టర్ అఖిల్ తదితరులు ఉన్నారు.



# టి.బి. వ్యాది సోకిన వారికి పౌష్టికాహార దినుసుల పంపిణి



**అక్షర వేదం/పెద్దపల్లి:** జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా నిర్వహించుచున్న నిక్షయ్ శివిర్ 100 రోజుల కార్యక్రమము ద్వారా హైరిస్క్ జనాభా 1,19,746 మంది లక్ష్యం కాగా 122421 (102 శాతం) మందికి టి.బి. స్క్రీనింగ్ చేసి అందులో 12635 మందిని టి.బి. అనుమానితులను గుర్తించడం జరిగినది. అందులో 8,417 మందికి తెమడ పరీక్ష , 12,179 మందికి ఎక్స్ %-% రే పరీక్ష నిర్వహించగా తెమడ పరీక్ష ద్వారా 220 మందికి , ఎక్స్ %-% రే ద్వారా 206 మందికి అనగా మొత్తం 426 మందిని క్షయ వ్యాధి సోకిన వారిగా గుర్తించడం జరిగినది. ఇంతకు ముందు గుర్తించిన 74 మందని కలుపుకొని మొత్తం 500 టి.బి. కేసులకు పౌష్టికాహారం కోసం న్యూట్రిషన్ కిట్స్ లను చిన్న తరహా పరిశ్రమల సంస్థ సౌజన్యంతో అభయ ఫౌండేషన్ వారి ద్వారా అందించడం జరుగుతున్నది. వీటి యందు ప్రోటిన్ పౌడర్, పల్లీలు, కొర్రలు, పప్పుదినుసులు, బెల్లం, నూనెలు కలవు. ఇట్టి కార్యక్రమమును తేది 15-03-2025 నాడు, ఉదయం 10.30 గంటలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గర్రెపల్లి యందలి సమావేశ మందిరంలో ప్రారంబించి గర్రెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిదిలోని 64 మంది టి.బి. సోకిన వారికి పంపిణి చేయడమైనది. వారికి తగు పోశాక ఆహారం పంపిణీ చేయడమైనది అని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి, డా. అన్నా ప్రసన్న కుమారి అన్నారు. ఈ సందర్భంగా టి.బి. కేసులను ఉద్దేశించి మాట్లాడుతూ రోజు మీరు తీసుకునే ఆహారంతో పాటు అదనంగా ఈ పోషకాహారాన్ని తీసుకొని, టి.బి. మందులను క్రమ తప్పకుండా వాడి టి.బి. రహిత జిల్లాగా రూపొందించి టి,బి. రహిత రాష్ట్రంగా మార్చుటకు మన వంతు కృషి చేద్దాము అని అన్నారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిధిగా డాక్టర్ రాజేశం, జాయింట్ డైరెక్టర్ రాష్ట్ర టి.బి. ప్రోగ్రామ్ అధికారి శ్రీ ఫణీంద్ర, చిన్న పరిశ్రమల శాఖ అసోసియేషన్ సెక్రటరి, బాల చందర్, అభయ పౌండేషన్, అధ్యక్షులు, డా. కె.వి. సుధాకర్ రెడ్డి, ప్రోగ్రామ్ అధికారి (టి.బి), డా. ఉదయ్ కుమార్, వైద్యాధికారి, గర్రెపల్లి , డాక్టర్ లు అనదీప్, సుస్మిత ఇతర సిబ్బంది పాల్గోన్నారు.

# ఆర్టీసీ బస్సు సర్వీస్‌ను ప్రారంభించడం సంతోషంగా ఉంది

- తిడుగు, సాగరం గ్రామాల ప్రజల ఇబ్బందులను గుర్తించి బస్సు సర్వీస్ ఏర్పాటు
- ఒక్క రోజు కూడా బస్సు సర్వీస్ ఆగకూడదు
- గ్రామానికి త్వరలోనే బీటి రోడ్డు మంజూరు
- నేడు జరిగే ముఖ్యమంత్రి సభను జయప్రదం చేయాలి



**అక్షర వేదం/హనుమకొండ, మార్చి 15:** ఎన్నో రోజులుగా తిడుగు, సాగరం గ్రామాల ప్రజల కోరిక మేరకు ఆర్టీసీ బస్సు సర్వీస్ ను ఏర్పాటు పట్ల చాలా సంతోషంగా ఉందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.జఫర్ గడ్ మండలం తిడుగు గ్రామంలో వరంగల్ బస్టాండ్ నుండి గర్నేపల్లి, తిడుగు, సాగరం మీదుగా జఫర్ గడ్ వరకు ఏర్పాటు చేసిన నూతన ఆర్టీసీ బస్సు సర్వీస్ ను ఆర్టీసీ డీఎం ధరమ్ సింగ్ తో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తిడుగు, సాగరం గ్రామాల ప్రజలు ఆర్టీసీ బస్సు సర్వీస్ అందుబాటులో లేక ఇబ్బంది పడుతున్న విషయాన్నీ గుర్తించి ప్రత్యేకంగా ఆర్టీసీ డీఎంకి బస్సు సర్వీస్ ప్రాముఖ్యతను వివరించి బస్సు సర్వీస్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో ఒక్క రోజు కూడా బస్సు సర్వీస్ ఆగకూడదని ఆర్టీసీ డీఎంకి సూచించారు. తుడుగు గ్రామంలో ఇప్పటికే రూ. 35 లక్షలతో సిసి రోడ్ల నిర్మాణానికి మంజూరు ఇచ్చానని, అలాగే 5లక్షలతో ఓపెన్ జిమ్ మంజూరు చేసినట్లు వెల్లడించారు. త్వరలోనే గ్రామానికి బీటి రోడ్డు, మహిళా కమ్యూనిటీ హాల్ మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. తిడుగు గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసే బాధ్యత నాదని వెల్లడించారు. రేపు జరిగే బహిరంగ సభను అధిక సంఖ్యలో తరలి వచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సిపి సంప్రీతి సింగ్, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ షేక్ సలీమాలకు కృతజ్ఞతలు తెలిపిన కార్పొరేటర్ విజయశ్రీ-సయ్యద్ రజాలి, నేతలు

### - హెూలీ వేడుకలను ప్రశాంతంగా నిర్వహించి నందుకు ధన్యవాదాలు తెలిపి, సన్మానించిన 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ- సయ్యద్ రజాలి, జిల్లా మైనార్టీ సెల్ చైర్మన్ మిర్జా అజీజుల్లా బెగ్, నేతలు

**అక్షర వేదం/హనుమకొండ, మార్చి 15:** హనుమకొండ జిల్లా మైనార్టీ సెల్ చైర్మన్ మిర్జా అజీజుల్లా బెగ్ ఆధ్వర్యంలో.. శుక్రవారం జరిగిన హెూలీ ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించినందుకు.., ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా పండుగ వాతావరణాన్ని అందించిన హనుమకొండ పోలీస్ కమిషనర్ సంప్రీతి సింగ్ కి, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ షేక్ సలీమా కి కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేసి, సన్మానించారు. ఈ కార్యక్రమంలో 63వ డివిజన్ కార్పొరేటర్ విజయ్ శ్రీ-సయ్యద్ రజాలి, 47వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ అజ్గర్ హుస్సేన్, మొహమ్మద్ బాకీ మొహమ్మద్ రహమత్, ఇంతియాజ్ మొహమ్మద్ అబ్దుల్ షబ్బీర్ హనుమకొండ జిల్లా మైనార్టీ ప్రధాన కార్యదర్శి ఎండి బిలాల్ యాకూబ్ షంషేర్ పాల్గొన్నారు.



# నాగారం హైస్కూల్‌కి ఏకశిలా విద్యాసంస్థల వితరణ



**అక్షర వేదం /హాసన్ పర్తి:** హసన్ పర్తి మండలం నాగారం గ్రామం లోని జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులందరికీ ఏకశిలా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతి రెడ్డి స్కూల్ యూనిఫామ్ అందజేశారు.ఈ సందర్భంగా ఏకశిలా విద్యా సంస్థల చైర్మన్ గౌరు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ తాను ఏడవ తరగతి వరకు ఇదే పాఠశాలలో చదువుకున్నానని, ఈరోజు ఇ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకి స్కూల్ యూనిఫామ్ ను తన వంతు సహాయంగా ఇవ్వడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె వాసంతి కోరిక మేరకు స్కూల్ యూనిఫామ్ తో కలిపి సుమారు రెండు లక్షల విలువ చేసే ఫర్నిచర్ ని కూడా ఇస్తానని ఈ సందర్భంగా ప్రకటించారు. తాను చదువుకున్న పాఠశాల అభివృద్ధిలో తాను భాగస్వామ్యం కావడం గర్వంగా ఉందని తెలిపారు. ఎంత ఎత్తుకు ఎదిగిన ఒదిగి ఉండాలని, తాను పుట్టి పెరిగిన గ్రామానికి, తాను చదువుకున్న పాఠశాలకు చేయూతనివ్వడం కన్నతల్లికి సేవ చేయడం లాంటిదని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు అందర్నీ ఉద్దేశించి మాట్లాడుతూ తమ తల్లిదండ్రులు ఎంతో నమ్మకంతో మీకు విద్యాబుద్ధులు నేర్పిస్తున్నారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా క్రమశిక్షణ, పట్టుదలతో శ్రమించి జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకోవాలని తెలిపారు.ఈ సందర్భంగా తన చిన్ననాటి గురువు వ్యాయామ ఉపాధ్యాయులు పి సాంబమూర్తిని సన్మానించారు. పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు దుస్తులు అందజేయడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె వాసంతి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

# ఘనంగా మన్యవార్ కాన్షీరామ్ 91వ జయంతి





**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజ్గిరి, మేడిపల్లి, మార్చి 15:** బహుజన్ సమాజ్ పార్టీ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆధ్వర్యంలో బహుజన రాజ్యాధికార సృష్టికర్త బడుగు బలహీనవర్గాలకి రాజ్యాంగ ఫలాలను అందించిన మేధావి బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాన్ని నెరవేర్చిన బహుజన మేధావి దాదాసాహెబ్ మాన్యవార్ కాన్సి రామ్ 91వ జయంతిని జిల్లాలోని మేడ్చల్ అసెంబ్లీ మేడిపల్లి లో జిల్లా అధ్యక్షులు బానోత్ రవీందర్ నాయక్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగిందిఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం అనిత రెడ్డివిశిష్ట అతిథిగా జిల్లా ఇన్చార్జి గౌడ సుదర్శన్ హాజరైనారు ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ బహుజన్ సమాజ్ పార్టీ విశిష్టత తెలియజేశారుజిల్లా ఇంచార్జి గౌడ సుదర్శన్ మాట్లాడుతూ కాన్షీరామ్ పని విధానం అట్టడుగు వర్గాల నుండి అత్యధిక జనాభా కలిగి రాష్ట్రానికి నాలుగు సార్లు ముఖ్యమంత్రిని చేసిన ఘనత కాన్షీరామ్ అని కొనియడరుజిల్లా అధ్యక్షులు బానోతు రవీందర్ నాయక్ మాట్లాడుతూ కాన్సీ రామ్ చూపిన బాటలో మనము కూడా పయనించి జిల్లా స్థాయి నుంచి మండల బూత్ స్థాయిల వరకు కమిటీలను వేసి రాబోయే స్థానిక ఎలక్షన్లలో బహుజన్ సమాజ్ పార్టీ సత్తా చూపాలని దానికి మీరందరూ సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి జిల్లా కమిటీ సభ్యులు జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రవల్లి మల్లేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి సుక్క దయానంద్,జిల్లా కోశాధికారి కొప్పు రాజయ్య,మేడ్చల్ అసెంబ్లీ నుండి ఇన్చార్జి మల్లె పోగు విజయ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఎంజీఎం లో.. సీనియర్ కార్యకర్త లక్ష్మణ్ సతీమణి, నరేష్‌లను పరామర్శించిన కార్పొరేటర్ విజయ శ్రీ-సయ్యద్ రజాలి

- మెరుగైన వైద్యం అందేలా కృషి చేస్తానని భరోసా కల్పించిన 63వ డివిజన్ కార్పొరేటర్ విజయ శ్రీ-సయ్యద్ రజాలి

**అక్షర వేదం/హనుమకొండ, మార్చి 15:** 63,47 డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త సోంపల్లి లక్ష్మణ్ సతీమణి, నదునూరి నరేష్ అనారోగ్యంతో ఎంజిఎంలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని, శనివారం 63 వ డివిజన్ కార్పొరేటర్ విజయ శ్రీ- సయ్యద్ రజాలి వారిని పరామర్శించి, అధైర్య పడవద్దని మెరుగైన చికిత్స కోసం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కి తెలియజేసి మెరుగైన చికిత్స కోసం వైద్యులతో మాట్లాడిస్తానని భరోసా ఇచ్చారు. కార్పొరేటర్ విజయ్ శ్రీ-సయ్యద్ రజాలి వెంట హనుమకొండ జిల్లా మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ అజీజ్ మిర్జా భైగ్, 47వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ అజ్గర్ హుస్సేన్, వరంగల్ జిల్లా ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీ నదునూరి కుమారస్వామి, మహమ్మద్ షబ్బీర్, మైనార్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ బిలాల్ తదితరులు ఉన్నారు.

# అంతర జిల్లా నేరస్తుడు పూన్నేం. రాజు అరెస్ట్,

- వివిధ జిల్లాలో 11 కేసు లలో ని 108 గ్రాముల బంగారం స్వాధీనం

**అక్షర వేదం/మహబూబాబాద్ జిల్లా మార్చి 15:** డీఎస్పీ తిరుపతిరావు గారు మాట్లాడుతూ శనివారం రోజున మధ్యాహ్నం 01 గంటల సమయంన సి సి ఎస్ ఇన్స్పెక్టర్ హతిరం వారి సిబ్బంది , ఎస్సై తహెర్ బాబా, ఎస్ ఐ గోపి కురవి పోలీస్ స్టేషన్ ఎస్ ఐ గంద్రాతి సతీష్ లు కురవి ఏరియా లో పెట్రోలింగ్ చేయుచుండగా కురవి బస్టాండ్ దగ్గర ఒక వ్యక్తి అనుమానస్పదం గా కనిపించి అదుపులోకి తీసుకొని ప్రశ్నించగా అతను పగటి పూట ఇళ్లలో దొంగతనాలు చేయు వ్యక్తి పున్నెం రాజు( తండ్రి) ముత్తయ్య, 35 సంవత్సరాలు , మాదారం గ్రామం, కారేపల్లి మండలం అని తెలిసి విచారించగా అతను జులై, 2024 సంవత్సర నుండి మార్చ్, 2025 వరకు చేసిన చోరీలు చూపుతూ ,కురవి పోలీస్ స్టేషన్ తేజవత్ తండా, కంచర్లగూడెం లో 1 ,కారేపల్లి పోలీస్ స్టేషన్ పరిధి, ఖమ్మం లో 5 దొంగతనాలు, కామేపల్లి పోలీస్ స్టేషన్ పరిధి, ఖమ్మం లో 3 దొంగతనాలు, టేకులపల్లి పోలీస్ స్టేషన్ పరిధి , భద్రాద్రి కొత్తగూడెం లో 2 దొంగతనాలు, అన్ని కలిపి మొత్తం చేసిన 11 దొంగతనాలు, 11 కేసులు లు ఒప్పుకోగా అతని నుండి 108 గ్రాముల బంగారం జప్తు చేయడమైంది. అంతర జిల్లా దొంగ ని పట్టుకొని ఇన్ని కేసు లను చెందించిన సి సి ఎస్ హతిరం , ఎస్ ఐ తాహెర్ బాబా, ఎస్ ఐ గంద్రాతి సతీష్, ఎస్ ఐ గోపి సి సి ఎస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్, మహబూబాబాద్ డి.ఎస్.పి తిరుపతి రావు అభినంధించి వారికీ రివార్డ్స్ అందచేశారు.